

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి ముస్లింలకు అండగా నిలిచింది. ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ ఏర్పాటు చేశాం. రంజాన్ తోఫా, దుల్హన్ సహా పలు పథకాలు నాడు ఇచ్చాం. ఈ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## రాసుకుంటున్నా.. తోలు తీస్తా!



- యువగళం పాదయాత్రలో లోకేష్ హెచ్చరిక
- రాయలసీమ ద్రోహిగా మిగిలిన జగన్
- బంగారుపాళ్యం సభను అడ్డుకున్న పోలీసులు
- ఇంటి పైకెక్కి బాల్కనీ నుంచి ప్రసంగించిన లోకేష్

"చంద్రబాబు రాముడు. నేను మూర్ఖుడిని. మా కార్యకర్తలను వేధించే అందరి పేర్లూ రాస్తున్నా.. తోలు తీస్తా!" అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. యువగళం పాదయాత్ర శుక్రవారం సాయంత్రం పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం పట్టణం చేరుకుంది. బహిరంగసభ నిర్వహించేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం లోకేష్ సమీపంలోనే వున్న ఒక ఇంటి బాల్కనీ పైకి ఎక్కి ప్రసంగించారు. లోకేష్ తన ప్రసంగంలో అధికార పార్టీ నాయకులు, కొందరు పోలీసుల తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గతంలో జగన్ పాదయాత్ర చేస్తుంటే టిడిపి ప్రభుత్వం భద్రత కల్పించిందని, ఇప్పుడు తాము చేస్తుంటే పోలీసులు కేసులు పెడుతున్నారని లోకేష్ చెప్పారు. చిత్తూరు జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి వీరప్పన్‌లా మారారని వైసీపీ నాయకులే

తరువాయి 2లో



ప్రముఖ దర్శకులు, కళా తపస్వి కె. విశ్వనాథ్ మరణ వార్తపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం

- కింజారపు అచ్చెన్నాయుడు



రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో రాజరెడ్డి రాజ్యాంగం అమలవుతున్నదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు చెప్పారు. సమన్యాయం అంటూ గొప్పలు చెప్పిన

తరువాయి 2లో

## యువగళంలో హై టెన్షన్

- లోకేష్ కాన్వాయిలో సౌండ్, లైవ్ వాహనాలు సీజ్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో శుక్రవారం హై టెన్షన్ చోటుచేసుకుంది. పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకునే సమయానికి పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. అది చూసి టిడిపి శ్రేణులు సైతం భారీగా చేరుకున్నాయి. మరోవైపు లోకేష్ ప్రసంగం వినేందుకు వచ్చిన ప్రజలతో పట్టణమంతా కిక్కిరిసిపోయింది. బంగారుపాళ్యంలో బహిరంగ సభ నిర్వహణకు అనుమతిలేదని పోలీసులు తెలిపారు. రోడ్డుమీద సమావేశం నిర్వహించటానికి వీల్లేదని లోకేష్‌ను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, టిడిపి నాయకులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. చివరకు లోకేష్ అక్కడే

తరువాయి 2లో

## ముస్లింలను వేధిస్తే మూల్యం చెల్లిస్తారు

- ప్రభుత్వానికి చంద్రబాబు హెచ్చరిక



అధికార పార్టీ ప్రోద్బలంతో దాడులకు గురవుతున్న ముస్లిం వర్గానికి టీడీపీ అండగా ఉంటుందని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం వర్గం తీవ్రంగా నష్టపోయిందని ఆయన అన్నారు. ముస్లింలను వేధిస్తున్న వైసిపి ప్రభుత్వం ఖచ్చితంగా దానికి గట్టి మూల్యం చెల్లిస్తుందని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు నాయుడుతో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు భేటీ అయ్యారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింలపై దాడులు, వేధింపులు పెరిగాయని, ఇప్పటి వరకు 72 తీవ్ర స్థాయి ఘటనలు జరిగాయని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎం. ఫరూక్ షుబ్లీ చంద్రబాబుకు వివరించారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ద్వారా ముస్లింల హక్కుల కోసం, రక్షణ కోసం పోరాడుతున్నాం అని, తమకు అండగా నిలవాలని టీడీపీ అధినేతను కోరారు. ఇతర రాజకీయ పార్టీల మద్దతు కూడా తీసుకుని ముస్లిం వర్గానికి అండగా నిలుస్తామని.

తరువాయి 2లో



అస్తమానూ, మనం వాయిజాగు వెళిపోదాం వాయిజాగు వెళిపోదాం అంటే సర్దేసునాను!

## నారా లోకేష్‌కి 'వంద'నం

- కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటు -

యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వేసే ప్రతి అడుగుకీ ఓ అర్థం ఉంది. ప్రతీ సమస్యకు ఓ పరిష్కార మార్గం దొరుకుతోంది. ప్రతి మజిలీ ప్రజల ప్రయోజనానికే అంకితం చేయనున్నారు. యువగళంతో నారా లోకేష్ నవశకానికి నాంది పలికారు. తన పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలో వంద కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.




నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర ప్రస్థానంలో తన తొలి మజిలీ ఆ ప్రాంతీయులకు

తరువాయి 2లో

యువగళం @100 కి.మీ



చైతన్యరథం
https://www.telugudesam.org/



# కన్నుమూసిన కళాతపస్వి

## మోడీ, చంద్రబాబుతో పాటు పలువురు ప్రముఖుల సంతాపం

తెలుగు చలనచిత్రసీమ నుంచి మరో ధ్రువతార నింగికెగసింది. భారతీయ చిత్రాలకే గర్వకారణమైన కళాతపస్వి కె విశ్వనాథ్ కన్నుమూశారు. విశ్వనాథ్ నిర్మించిన ఎన్నో కళాత్మచిత్రాలు భారతీయ సినిమాకే వన్నె తెచ్చాయి. నటునిగా, దర్శకునిగా విశ్వనాథ్ చిత్రసీమలో ఒక చరిత్ర సృష్టించారు. 1980వ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన కె విశ్వనాథ్ దర్శకత్వంలో విడుదలైన శంకరాభరణం చిత్రం భారతీయ చిత్రాలకే మకుటాయమానంగా నిలిచింది. సరిగ్గా అదే తేదీన కె విశ్వనాథ్ పరమపదించటం విశేషం. గుంటూరుజిల్లాలోని పెదపులివర్రు గ్రామంలో జన్మించిన కాశీనాధుని విశ్వనాథ్ అంచెలంచెలుగా ఎదుగుతూ తెలుగు చిత్రసీమలో తన ప్రస్థానాన్ని కొనసాగించారు. విశ్వనాథ్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

### తెలుగుజాతి ముద్దుబిడ్డ కె విశ్వనాథ్

**- నందమూరి బాలకృష్ణ సంతాపం**



కళాతపస్వి కె విశ్వనాథ్ తెలుగుజాతి ముద్దుబిడ్డ. ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకే తీరనిలోటు. ఆయన ప్రతి సినిమా ఒక అద్భుత కళాఖండం. అందుకే ఆయన కళాతపస్వి. విశ్వనాథ్ గారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

### కళా తపస్వి మరణం చిత్ర సీమకు తీరని లోటు

**- నారా లోకేష్**



తెలుగు చలనచిత్ర పరిశ్రమకి తీరని లోటు. అత్యద్భుత చిత్రాలని తెరకెక్కించి, తెలుగు చలనచిత్ర పరిశ్రమకే వన్నెతెచ్చిన దిగ్దర్శకుడు దివంగతులవడం చాలా బాధాకరం. కళా తపస్వి ఆత్మకి శాంతి కలగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

### కళామతల్లి తన ముద్దు బిడ్డని కోల్పోయింది

**- కింజరాపు అచ్చెన్నాయుడు**



సినీ దర్శకుడు, నటుడు కె.విశ్వనాథ్ మృతి బాధాకరం. 50కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించిన ఆయన అనేక సినిమాల్లో నటించి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. సినిమాల్లో ఏ పాత్ర ఇచ్చినా అందులో జీవిస్తూ వెండితెరపై ఓ వెలుగు వెలిగారు.విశ్వనాథ్ మృతితో కళామతల్లి తన ముద్దు బిడ్డని కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

### ముఖ దర్శకులు, కళా తపస్వి మరణ ప్రపంచానికి తీరని లోటు

**- రావుల చంద్రశేఖర్ రెడ్డి**



తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అనేక చిత్రాలను అందించిన విశ్వనాథ్ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఆయన మృతి సినీ ప్రపంచానికి తీరని లోటని, విశ్వనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### విశ్వనాథ్ సినిమాలు తెలుగు సినీ పరిశ్రమకే మణిమకుటాలు

**- కంభంపాటి రామమోహన్ రావు**



కళాతపస్వి కె విశ్వనాథ్ మృతి దిగ్భ్రాంతికరం. ఆయన సినిమాలు విలువలకు ప్రతిరూపాలు, మన సంస్కృతి, సంగీత, సాహిత్య విలువలతో కూడిన మణిమకుటాలు. ప్రజా చైతన్యమే సినిమా పరమావధిగా భావించారు, త్రికరణశుద్ధిగా ఆచరించారు.

### కళా తపస్వి మరణం ప్రపంచానికి తీవ్ర దిగ్భ్రాంతి

**- కాసాని జ్ఞానేశ్వర్**



అనేక చిత్రాలను అందించిన విశ్వనాథ్ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఆయన మృతి సినీ ప్రపంచానికి తీరని లోటని, విశ్వనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### కళా తపస్వి మరణం చిత్ర పరిశ్రమకి తీరని లోటు

**- మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు సంతాపం**



విశ్వనాథ్ గారు మా ప్రాంతం పెద పులివర్రులో జన్మించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. వేమూరు నియోజకవర్గం నుంచి ఎదిగి ఆయన చిత్ర పరిశ్రమ గొప్ప పేరు సంపాదించారు. ఆయన దాదా సాహెబ్ పాల్కే అవార్డు వచ్చినప్పుడు స్వగ్రామం ఘన సన్మానం చేశాం. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం.



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ప్రముఖ దర్శకులు, కళాతపస్వి విశ్వనాథ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు అశోక్ బాబు, తెలుగుదేశం పార్టీ నేతలు

## జగన్ రెడ్డి అసమర్ధతతో కేంద్ర బడ్జట్‌లో రాష్ట్రానికి రూ.3,685 కోట్లు కోత

జగన్ రెడ్డి చేతగానితనం, అసమర్థతతో రాష్ట్ర ప్రయోజనాలు శుష్క వాగ్దానాలుగానే మిగిలిపోయాయి. బడ్జెట్ లో పోలవరం, విశాఖ రైల్వే జోన్, ఎన్.ఐ.టి, ఐఐటి, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రోల ఊసే లేదు. ఆంధ్రప్రదేశ్‌కు ఇంత అన్యాయం జరుగుతున్నా వైసీపీ ఎంపీలు నోరు మెదపడం లేదు. 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేనాటికి సాధించకున్న విభజన హామీలే ఇప్పటికీ కనపడుతున్నాయి. నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి, వెనకబడిన జిల్లాల అభివృద్ధి కేవలం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిందే. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత కేంద్రం నుంచి సాధించింది సున్నా. కర్ణాటక రాష్ట్రంకు సూక్ష్మ సేద్యం అభివృద్ధికి రూ.5,300 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూపాయి కూడా కేటాయించకపోవడం జగన్ రెడ్డి అసమర్థత స్పష్టంగా కనిపిస్తోంది. బడ్జట్ లో కనీసం పోలవరం ప్రస్తావన లేదు. గత బడ్జట్ లోనూ, ఈ బడ్జట్ లోనూ విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుల ఊసే లేదు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా లేకపోవడంతో వెనుకబడిన రాష్ట్రాల పారిశ్రామికాభివృద్ధికి వచ్చే నిధులు కోల్పోయాం. మొత్తంగా జగన్ రెడ్డి అసమర్థత కారణంగా గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది రాష్ట్రం దాదాపు రూ.3,685 కోట్లు నష్టపోయింది.

### జగన్‌రెడ్డి అసమర్థత, చేతగానితనం కారణంగా కేంద్ర బడ్జట్‌లో రూ. 3685 కోట్లు కోల్పోయిన రాష్ట్రం

| క్రస | పథకం | 2022-23 | 2023-24 | తేడా |
|---|---|---|---|---|
| 1 | ఏపీ రూరల్ ప్రాజెక్టు | 1500 | 413.4 | -1086.07 |
| 2 | ఏపీ అర్బన్ వాటర్ సప్లై | 1200 | 200.3 | -999.72 |
| 3 | రోడ్ల పునర్నిర్మాణం | 979 | 209.8 | -769.21 |
| 4 | ఏపీ హెల్త్ కేర్ | 1000 | 532 | -468.01 |
| 5 | ఏపీ సెంట్రల్ యూనివర్శిటీ | 56.66 | 47.4 | -9.26 |
| 6 | ఏపీ గిరిజన విశ్వవిద్యాలయం | 44 | 37.67 | -6.33 |
| 7 | పెట్రోలియం యూనివర్శిటి | 150 | 168 | 18 |
| 8 | విశాఖ స్టీల్ ప్లాంటు | 910 | 683 | -227 |
| 10 | విశాఖ-చెన్నై కారిడార్ | 482.7 | 407.7 | -74.97 |
| 11 | ఏపీ ఇర్రిగేషన్ అండ్ లైవ్ లీ హుడ్ ఇంప్రూవ్ మెంట్ | 300 | 237.5 | -62.5 |
| | మొత్తం | 6622.4 | 2937 | -3685.7 |

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో జగన్ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు కష్టనష్టాలకు లోనైతున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. ప్రజలు కూడా ఈ విషయాన్ని గ్రహించాలి. - గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రి



## టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక : బండారు సత్యానందరావు



రావులపాలెం మండలం దేవరపల్లి శివారు మట్టలదొడ్డి గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ పార్టీ ఇంచార్జీ బండారు సత్యానందరావు,టిడిపి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. చేతకాని, అసమర్థ, దద్దమ్మ ప్రభుత్వంపై టిడిపి చేస్తున్న అలుపెరుగని పోరాటానికి, కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు నాయకత్వంపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై సత్యానందరావు స్వగృహం నందు ఆయన సమక్షంలో గ్రామ నాయకులతో వచ్చి టిడిపిలో చేరడం జరిగింది.ఈసందర్భంగా సత్యనందరావు మాట్లాడుతూ ప్రజలు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలకు, అణచివేత దొరణి తట్టుకోలేక ఎదురు తిరిగిన వారిపై, ఏకారణం లేకుండా అక్రమ కేసులు బనాయించడం, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా వుంటాని సత్యానందరావు అన్నారు. మామిడిశెట్టి శ్రీనివాస్, అప్పారి రాంబాబు, వాసంశెట్టి రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్న జగన్ : ఆనందరావు



అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలంలోని గుడాల గ్రామంలోనీ గ్రామ కమిటీ అధ్యక్షులు పంపిరెడ్డి కాశీ విశ్వేశ్వరరావు అధ్యక్షతన, మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు . అనంతరం ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ తుగ్లక్ పాలన చేపడుతున్నాడని.జీవో నెంబర్ 1 తెచ్చి ప్రతి ప్రతిపక్షాల గొంతూ నొక్కాలని చూస్తున్నాడని.లోకేష్ పాదయాత్ర ఎలాగైన ఆపాలని చూస్తుతున్నాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయ వెంకటలక్ష్మి , నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, వేగి రాజు వెంకటరాజు, గోసంగి స్టాలిన్ బాబు, కోవనాతి తాతాజీ , తోట నరసింహారావు ,కడలి వీర వెంకట సత్యనారాయణ,పోతుల నాగరాజు, ముత్యాల బాబ , కొల్లు విష్ణుమూర్తి, యీసకోను సాంబశివరావు, యాళ్ల కాసుబాబు, నార్ని కుమారస్వామి, సుంకర వెంకటేశ్వరరావు, అయితాబత్తుల శ్రీను, పరసా కిరణ్, కడలి విజయ్ ,ముత్తాబత్తుల నాగరాజు, అల్లు సత్యనారాయణ ములపర్తి వెంకటరమణ, ములపర్తి జయనాథ్, రాయుడు రాంబాబు, రాసూరి రాంబాబు, యాళ్ళ ఈశ్వర్.గోడి సత్తిబాబు, షేక్ హుస్సేన్, గోసంగి రమేష్, అయినవిల్లి ఏసురత్నం, కందిగట్ల నాగేశ్వరావు, వస్క ఏడుకొండలు, పులిమే వీరస్వామి, నూకల శ్రీను ,అయితాబత్తుల నాగేశ్వరావు,వస్కా గౌతమ్, నామడి తారక్,కాట్రు శ్రీను బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు ఇదేమి ఖర్మ : గొల్లపల్లి



బడుగు బలహీన వర్గాలకు ఇదేమి ఖర్మ అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురు, ఈదరాడ గ్రామాలలో గ్రామశేఖ అధ్యక్షులు కంచి విశ్వనాథం, ఎరుబండి బాబి ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావులు పాల్గొని పదమూడు వందల గృహాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించినారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాల వారి జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని గత తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో దళిత సామాజిక వర్గానికి ఇచ్చిన 27 పథకాలను వైస్సార్సీపీ ప్రభుత్వం రద్దు చేయటమే కాకుండా, యస్ సి, యస్ టి సబ్ ప్లాన్ నిధులను మళ్లించడం ద్వారా దళిత సామాజిక వర్గాన్ని ఆర్ధికంగాను, సామాజిక పరంగా అణగతొక్కు తుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాలుగా దళితుల పై దాడులు పెరిగిపోయాయి అన్నారు. అనేకమంది దళిత యువకుల మరణానికి వైస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గపు విధానాలే కారణం అన్నారు. స్వర్గీయ అన్న ఎన్టీఆర్ బలహీన వర్గాలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్ల ను 24 శాతానికి తగ్గించి బలహీన వర్గాల వారికి చాలా అన్యాయం చేసిందని, కనీసం బలహీన వర్గాల వారి రిజర్వేషన్ల కొరకు వైస్సార్సీపీ ప్రభుత్వం న్యాయ పోరాటం కూడా చేయలేక పోయింద న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి ఇచ్చిన 5 శాతం కాపు రిజర్వేషన్లను తొలగించి కాపులకు తీరని అన్యాయం చేసిందని, రాష్ట్రంలో అనేక దుర్మార్గపు విధానాలతో ముందుకు వెళుతున్న జగన్మోహన్ రెడ్డి భయాందోళతో జీవిస్తున్నాడని, ఆ భయంతోనే ఇటీవల రోడ్డు ప్రక్కన ఉన్న సుమారు అయిదు వందల చెట్లు నరికివేసారని, పరదాల చాటున జీవించాల్సిన ఖర్మ వచ్చిందన్నారు. వైస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు భయంతో గడప గడపకు వెళుతున్నారని, కేవలం లబ్ధిదారుల ఇంటికి మాత్రమే వెళుతున్నారన్నారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ప్రతీ ఇంటికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వెళితున్నారని, ప్రతీ ఇంటికి ధైర్యంగా వెళ్లే అర్హత టిడిపి కార్యకర్తలకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, ఎంపీపీ కేతా శ్రీనివాస్, మొల్లేటి శ్రీనివాస్, ఈలి శ్రీనివాస్, బోనం బాబు, వర్థినీడి బాబ్జి, బందెల పద్మ, మోకా పార్వతి, పనసా సుజాత, ఉండ్రు శేషారత్నం, కడలి పద్మ, దాగంటి స్వామి, చుట్టుగుళ్ల కిషోర్, కడలి కృష్ణ మోహన్, సాగి రంగరాజు, సాగి సాయి రాజు, ఇంటి గణపతి, పెచ్చెట్టి భాస్కరావు, సాపే కాశీ, సాధనాల సుబ్బారావు, ఎరుబండి లక్ష్మయ్య, మూసిని వెంకటేశ్వరావు, వాసంశెట్టి శంకర్రావు, యర్రంశెట్టి వెంకట స్వామి, కుసుమ ప్రసాద్, అనుచూరి శ్రీనివాసరావు, ఉండ్రు శ్రీరామరావు, ఎరుబండి భుజింగ రామ్మూర్తి, నామన నాగేశ్వరరావు, కంచి దామోదర్, కంచి రవిశంకర గోపాలకృష్ణ, ఇంటి బాలాజి, అప్పారి వెంకటేశ్వరావు, కడలి రంగ, విళ్ళ నాగరాజు, వజీర్ హుస్సేన్, యన్నాబత్తుల నవీన్, ఇంగువ నాగరాజు, కంచి రామారావు, కడలి రమేష్, ఎరుబండి వీర వెంకట అప్పారావు, ఎరుబండి జగదీష్, గుబ్బల శ్రీనివాసరావు, ఎరుబండి ఉష శ్రీ, ఎరుబండి పురుషోత్తం, ఎరుబండి రంగ ప్రకాశ్, ఎరుబండి రాంబాబు, ఎరుబండి కాంతారావు, ఎరుబండి చంటి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు రావాలి : చినరాజప్ప

పెద్దాపురం రూరల్ మండలం చినబ్రాహ్మదేవం గ్రామం నందు గురువారం పెద్దాపురం శాసన సభ్యులు శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప అధ్యక్షతన "ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా చిన బ్రాహ్మదేవం గ్రామం నందు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే చంద్ర బాబు పాలనతోనే సాధ్యమని చినరాజప్ప అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందన్నారు. పెట్రోల్, గ్యాస్, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు విసిగిపోయారన్నారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడును సీఎం చేయాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని ఇందుకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పాటుపడాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని, ఇసుక, మద్యం మాఫియా రాష్ట్రంలో పేట్రేగి పోతోందని విమర్శించారు. చిన బ్రాహ్మదేవం గ్రామం నందు వివిధ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వారి ద్వారానే ఒక పత్రంలో నింపి సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమీటీ వైస్ చైర్మన్ అచంట రాజబాబు, పెద్దాపురం మండల పార్టీ అధ్యక్షులు కొత్తం వెంకట శ్రీనివాసరావు, కందుల విశ్వేశ్వరరావు, ఎలిశెట్టి నాని, సింగన అరవింద్ కుమార్, పేకేటి వెంకటేశ్వరరావు ,అచంట వెంకట రాజా, దేవళ్ల సతీష్, చాగంటి గోపాలకృష్ణ ,అంబటి సూర్యప్రకాశరావు , రేలంగి వెంకట్రావు, శ్రీ సైనాం సాల్మన్



అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలంలోనీ గుడాల గ్రామంలోనీ జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాజుల సొమ్ము రాళ్ల పాలయినట్లు ప్రజల సొమ్ము సలహాదారుల పాలవుతున్నది. ఇంతమంది సలహాదారులు అవసరమా?

– బొండా ఉమా మహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే



## 'కళా తపస్వి' కి ఘన నివాళి

దిగ్గజ దర్శకుడు, కళాతపస్వి కె. విశ్వనాథ్ కి ఈ రోజు తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు కార్యాలయం వద్ద ఘన నివాళి కార్యక్రమం జరిగింది.కె విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి బోండా ఉమామహేశ్వర రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ తెలుగు సినిమా బతికున్నంతకాలం కె.విశ్వనాథ్ బ్రతికే ఉంటారని ఆణిముత్యాలు లాంటి సినిమాలు తీసిన మహా దర్శకుడు కె విశ్వనాథ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, దేందుకూరి మురళీ కృష్ణంరాజు, చలమల శెట్టి శ్రీనివాస్,మారుతి, ఆలా తారకరామారావు, గరిమెళ్ళ చిన్న, బెజ్జం జయపాల్, యెస్.కె గౌస్ బాష, శంకర్ మనోజ్ కుమార్,గడ్డం రాజు,కరణం సుబ్రహ్మణ్యం,యర్నాగుల శ్రీను, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

**తెలుగు సినీ పరిశ్రమకే మణిమకుటం : దేవినేని ఉమామహేశ్వరరావు**

విశ్వనాథ్ సినిమాలు తెలుగు సినీ పరిశ్రమకే మణిమకుటమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం నాడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం సీతారాంపురం తండాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరనిలోటని ఆవేదన చెందారు. కళాతపస్వి కె విశ్వనాథ్ మృతి దిగ్భ్రాంతికరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు ఎం. ధారు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





రమేష్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ శాసన మండలి సభ్యులు బచ్చుల అర్జునుడుని శుక్రవారంనాడు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పరామర్శించారు. ఆయనకు రమేష్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆయన త్వరితగతిన కోలుకుంటారని కుటుంబ సభ్యులతో మాట్లాడి తంగిరాల సౌమ్య ధైర్యం చెప్పారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**దేవినేని ఉమామహేశ్వరరావు**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం సీతారాంపురం తండా గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు ఎం ధారునాయక్ రైతులతో కలసి పరిశీలించారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం మాట్లాడుతూ సీతారాంపురం తండా, పేదవారు జీసీలు, ఎస్టీలు ఉంటున్నారు ప్రక్కనే నాగార్జున సాగర్ కాల్వనీరు రాలేదు. ఇవాళ నల్లి మూడు నాలుగు నెలలుగా రైతులను ఇబ్బంది పెడుతుంది ఏమైనా పరిశోధనలు చేశారా ? అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి శాస్త్రవేత్తలను నల్లి పరిశీలించడానికి గ్రామాలకు పంపారా ? ముఖ్యమంత్రి మీకు బుద్ధి రావాలని చూపిస్తున్నా.. ఈ అట్ట పొలంలో పెడితే కొంతమేరకు ఉపశమనం ఉంటుంది పంటకు ఒక వంద పెడితే నల్లి నివారణ చెయ్యొచ్చు, వీటిని బ్లాక్ లో అమ్ముకుంటున్నారు. తెలుగుదేశం హయాంలో ఉచితంగా ఇచ్చేవారం, నేడు రైతులకు ఒక అట్ట కుడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. వ్యవసాయ శాఖ తాళాలు వేసుకోండి క్వింటా, రెండు క్వింటాలు కుడా రావడం లేదు ఏమి దౌర్భాగ్యం రైతులకు మీ నెల్లూరు ఎమ్మెల్యేలు చెబుతున్నారు ఫోన్లే ట్యాపింగ్ చేస్తున్నారు. మావి ట్యాప్ చేస్తున్నారంటే రహస్యాలు తెలియడానికి అనుకోవచ్చు. మన శ్రీశైలం రావాల్సిన నీరు వచ్చే ప్రాజెక్టుకు అడ్డం పడేదానికి జాతీయ హెూదా ఇచ్చి నిధులు కేటాయిస్తే జగన్ రెడ్డి తాడేపల్లి కొంపలో గడ్డి పీకుతున్నారా ? ఢిల్లీ ఆంధ్రభవన్ లో 31 మంది ఎంపిలు గడ్డి పీకుతున్నారా ? అని సామాన్యులు కడుపు రగిలిపోయి మాట్లాడుతున్నారు . ఈ ప్రభుత్వం కుడా పుచ్చి పోయింది. జగ్గయ్యపేటలో పోలీసు సోదరుడు కడుపు రగిలి మాట్లాడితే కేసు పెట్టారు. పోలీసులకే రక్షణ లేదు. నల్లీ ప్రతి పంటను తినేసింది. పుచ్చకాయ, మిర్చి ఇంకా పంటలు, లద్దెపురుగు మొక్కజొన్నకు, పత్తికి పుచ్చు వచ్చింది. ఈరకంగా అయితే రైతు బతికేది ఏలా రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో 4 వేల కోట్ల పంట దెబ్బతింది, మిర్చి రైతులకు సహాయం చేయాలి, ప్రభుత్వం సమాధానం చెప్పాలి . రైతుని ఆదుకోమని, సంబంధించిన అధికారులకు వెంటనే పొలాలకు పంపి పరిశీలించి రైతు మరలా పొలంలో దిగి పండించే విధంగా చర్యలు తీసుకోవాలని దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

## మునుకుళ్ళలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మీద తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్, తిరువూరు రూరల్ మండలం, మునుకుళ్ళ గ్రామంలో రెండవ రోజు రెండవ వార్డు, దళిత కాలనీలో పర్యటించి కాలనీ వాసులను, వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళిత కాలనీ వాసులు ప్రధాన సమస్యలు తెలుపుతూ లోతట్టు వుండటం వలన, సీసి రోడ్ వేసిన కూడా, వర్షా కాలంలో మోకాళ్ళ లోతు నీరు రోడ్ మీద నిలిచిపోయి చాలా మంది ఇంట్లోకి వర్షపు నీరు వస్తుంది. డ్రైనేజీ లేక పోవటం వలన ఈ సమస్య తీవ్రతరం గా వుంది అని కాలనీ వాసులు అన్నారు. ఉన్నత చదువులు చదివి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి అని గంపెడు ఆశతో నిరుద్యోగులు చాలా మంది కాలనీలో వుండి ఎదురు చూపులు చూస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంజమర్ల వాసు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి శరత్, మాజీ కౌన్సిలర్ మోదు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు గొల్లమందల కరుణాకర్, దుబ్బాకు అబ్రహం, సిరికొండ రాంపండు, దుబ్బాకు వెంకటకృష్ణ, మునుకుళ్ళ గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం పిడపర్తిపాలెం గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

## వైసీపీ పాలనతో రాష్ట్రం రావణ కాష్టం



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ఈపురుపాలెం రామాలయం గుడి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వైసిపి ప్రభుత్వ పరిపాలన ప్రజల్లో అబద్దాలు ప్రచారం చేసి అందలమెక్కి నేడు పరిపాలన చేతకాక సంపద సృష్టించడం చేతకాక భవిష్యత్తు అవసరాలకు ప్రభుత్వ భూములను, ఆర్టీసీ భూములులను తాకట్టు పెట్టి భవిష్యత్తు అవసరాలకు భూములు లేకుండా చేస్తూ, హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని పారదోలి తెలుగుదేశం పార్టీ రావాలని నినదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుద్దంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు, గంజి పురుషోత్తం, గజవల్లి శ్రీనివాసరావు, కొండ్రు రత్నబాబు, అందే ఉమామహేశ్వరరావు, యర్రా కుల ప్రసాద్, అనపర్తి రత్నబాబు, కౌతరపు జనార్ధనరావు, బూదాటి ప్రకాశరావు, బూదాటి కోటేశ్వరరావు, సేలం దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ దుర్మార్గపు పాలనకు రోజులు దగ్గరపడ్డాయి. వివేకా హత్య కేసులో జగన్ ఇరుక్కోవడం ఖాయం. అధికారం కోసం దేనికైనా తెగించే మనిషి జగన్

– కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే



యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబుఆదేశాల మేరకు త్రిపురాంతకం మండలంలోని కొత్త అన్నసముద్రం, పాత అన్నసముద్రం లో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటు ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం నిర్వహించిన త్రిపురాంతకం మండల టీడీపీ నాయకులు. గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కనిగిరిలో పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 24వ రోజు కొనసాగుతున్న అన్న కాంటీన్

## డబ్బులు దండుకున్నారు, ఇళ్ళు మాత్రం ఇవ్వలేదు



1983 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత దేశంలోనే మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో పేదలకు పక్కా గృహాలు నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి కోవూరు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈ మొత్తంలో కొంత మొత్తం ప్రభుత్వ భరిస్తే, మరికొంత ప్రభుత్వమే లోన్ క్రింద ఇచ్చేదని అన్నారు. అటుతరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా ఇదే విధానంలో పేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చారు. అయితే ఏ ప్రభుత్వం కూడా లబ్ధిదారులు నుండి వారు కట్టాల్సిన డబ్బులను వసూలు చేయలేదు. 2014 చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత లోన్ అనేది లేకుండా ప్రతి ఇంటికి లక్షా యాభై వేలు పూర్తిగా సబ్సిడీ క్రింద ఇచ్చారని. అయితే జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిన తరువాత 1983 నుంచి 2011 ఆగస్టు 15 వ తేదీ మధ్యలో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు మంజూరు అయ్యి ఇల్లు కట్టుకొన్న ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లో పది వేలు,పట్టణ ప్రాంతంలో అయితే పదిహేను వేలు,నగర ప్రాంతంలో అయితే ఇరవై వేలు రూపాయలు, ఒకే సారి కడితే వారికి జగనన్న సంపూర్ణ గృహ నిర్మాణ హక్కు పథకం క్రింద వారికి వారి సంపూర్ణ హక్కులు ఇస్తామని,తదుపరి వారు వాటిని క్రయ,విక్రయాలు చేసుకోవచ్చు అని ప్రభుత్వం చెప్పిందని వివరించారు.

## సలహాదారుల వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమిటి?: బొండా ఉమా



రాజకీయ నిరుద్యోగుల్ని, సాక్షిమీడియా తీసేసిన వారిని జగన్ రెడ్డి సలహాదారులుగా నియమించాడని, వారంతా సెటిల్మెంట్లు, దందాలతో, ప్రజాధనాన్ని దోపిడీచేస్తున్నారని. వారి వల్ల ప్రజలకు, రాష్ట్రానికి ఏం ఒనగూరిందో ముఖ్యమంత్రి చెప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యు లు, మాజీఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. టిడిపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన "జగన్ అధికారంలోకి వచ్చాక ఎందుకు పనికిరాని రాజకీయ నిరుద్యోగుల్ని సలహాదారులుగా నియమించాడు. సెటిల్మెంట్లు, దందాలుచేయడానికి, ప్రజలసొమ్ము దోచుకోవడానికే వారిని నియమించాడు. దోపిడీతో ఆగకుండా ఇప్పుడు ఆ సలహాదారులు ఎవరిఫోన్లు ట్యాప్ చేయాలి. ఎవరి ఆస్తుల్ని సెటిల్మెంట్లపేరుతో కొట్టేయాలని. ఇసుక, లిక్కర్ మాఫియాల్లో కమిషన్లు ఎలా వసూలుచేయాలనే పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రభుత్వ సలహాదారులు ఎవరైనా వారు సలహాదారులుగా ఉన్నశాఖలకు పనికొచ్చే సలహాలు ఇన్నేళ్లలో ఒక్కటైనా ఇచ్చారా? వారిశాఖలు చూసే మంత్రులతో ఏనాడైనా ఆయాశాఖలపై జరిగే సమీక్షలో వారుపాల్గొన్నారా? శాఖలవారీగా తమదోపిడీని విస్తరిస్తూ, వారిజేబులు నింపుకుంటూ, ముఖ్యమంత్రి ఖజానా నింపే పనిలో సలహాదారులు ఉన్నారని ఆయన అన్నారు. పనికిమాలిన సలహాదారుల వ్యవస్థతో రాష్ట్రానికి, ప్రజలకు ఏం ఉపయోగమో ముఖ్యమంత్రి చెప్పాలని. తాను నియమించిన సలహాదారులు ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి సలహాలిచ్చారో, వాటివల్ల ఏం మేలుజరిగిందో ముఖ్యమంత్రి తక్షణమే శ్వేత పత్రం విడుదలచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సలహాదారుల వల్ల ప్రజలకు, రాష్టాని కి పైసా ఉపయోగంలేదని సవాల్ చేసి చెబుతున్నాం.కాదని ముఖ్యమంత్రి చెప్పగలడా? రాష్ట్రప్రభుత్వ సలహాదారుల తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానమే నివ్వెర పోయింది. ప్రభుత్వంలో ఎంతమంది సలహాదారులున్నారని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నిస్తే, ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ కళ్లు తేలేశాడు. ప్రభుత్వంలో ఎంతమంది సలహాదారులున్నారో తెలియని దుస్థితిలో పాలకులు ఉన్నారు. పరిపాలనలో ప్రధాన భూమిక పోషించడానికి ఐఏఎస్ అధికారులుండగా. ప్రభుత్వం దారినపోయేవాళ్లను సలహాదారులుగా ఎందుకు నియమించింది? ఎలాంటి అనుభవం, విషయ పరిజ్ఞానం ఉందని ప్రభుత్వం వారిని సలహాదారుల్నిచేసి, అడ్డగోలుగా లక్షల జీత భత్యాలు దోచిపెడుతోంది? సాక్షిమీడియా తీసేసిన వారందరనీ జగన్ రెడ్డి సలహా దారుల్ని చేశాడు. సలహాదారుల నియామకంలోకూడా జగన్ తనకున్న కులపిచ్చిని చాటుకు న్నాడు. అగ్రకుల అహంకారంతో సలహాదారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు వర్గాల మంత్రులపై పెత్తనం చేస్తున్నా ముఖ్యమంత్రి నోరెత్తడంలేదు. సాక్షిలో నుంచి తీసేస్తే అతన్ని సలహాదారుగా నియమించారు.

## వివేకా హత్యకేసు ఉచ్చు నుండి సీఎం దంపతులను కాపాడలేరు : వర్ల రామయ్య



వివేకానందరెడ్డి హత్యజరిగిన రోజు తాను, నవీన్, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలకు ఫోన్ చేసి, వారిద్వారా పదేపదే శ్రీమతిభారతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డితో మాట్లాడానని అవినాశ్ రెడ్డి సీబీఐ తో చెప్పాకకూడా, ముఖ్యమంత్రి దంపతులు వివేకాహత్యతో తమకు ఎలాంటి సంబంధం లేదని బుకాయించడం ముమ్మా టికీ పెద్దతప్పేనని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య తేల్చిచెప్పారు.టిడిపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్యకేసులో తమకు తెలిసిన నిజాలను జగన్, ఆయన సతీమణి భారతిరెడ్డి సీబీఐకి, రాష్ట్రప్రజలకి చెప్పాలి. వివేకాహత్యకేసులో తమకేమీ తెలియదని వారు ఇంకా బుకాయించడం చాలాపెద్దతప్పు. ఎవరు హత్యచేశారో, ఎలాచేశారో, ఎవరుచేయించారో అన్నీవారికి తెలుసు. ఇంత తెలిశాకవారు ఇంకా మౌనం వహించడం సరైందికాదని ఆయన ఆరోపించారు. వివేకాహత్యజరిగిన రోజున అవినాశ్ రెడ్డి శ్రీమతి భారతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డిలతో ఫోన్లో ఏం మాట్లాడాడు అన్నదే ఇప్పుడు హత్యకేసులో కీలకఆధారం. తానుఎప్పుడు భారతితో ఫోన్ మాట్లాడాలన్నా నవీన్‌కు ఫోన్ చేస్తానని, అలానే ఎప్పుడు జగన్మోహన్ రెడ్డితో మాట్లాడాలన్నా ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డికి ఫోన్ చేస్తానని ఎంపీ అవినాశ్ రెడ్డి ఇప్పటికే సీబీఐ విచారణలో చెప్పాడు. హత్యజరిగిన రోజు రాత్రి నవీన్, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలు జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతిలతో ఉన్నారోలేదో కానీ. వారిఫోన్లు మాత్రం ముఖ్యమంత్రి దంపతుల వద్దే ఉన్నాయన్నారు. వివేకానందరెడ్డి చనిపోయినరోజు నవీన్, కృష్ణమోహన్ రెడ్డిల ఫోన్లకు అవినాశ్ రెడ్డి పదేపదే ఫోన్ చేశాడని సీబీఐ విచారణలో తేలాక కూడా, అవినాశ్ రెడ్డి తమకు ఫోన్ చేయలేదని శ్రీమతి భారతిరెడ్డిగారు, జగన్మోహన్ రెడ్డి గారు చెప్పగలరా?

ఆ రోజున మీ దంపతులకు ఎన్నిఫోన్లు వచ్చాయి. అవినాశ్ రెడ్డి మీతో ఏం మాట్లాడారన్నదే వివేకాహత్యకేసులో ఇప్పుడు ప్రధాన ఆధారం. అవినాశ్ రెడ్డి పదేపదే మీతో ఏం మాట్లా డాడో చెప్పాల్సిన బాధ్యత మీ దంపతులపైనే ఉంది. జగనాసుర రక్తచరిత్ర బయట పడ్డాక కూడా మీ దంపతులు మీన మేషాలు లెక్కించడంలో అర్థంలేదన్నారు. మాకేం తెలియదని బుకాయించడానికి మీకువీల్లేదు ముఖ్యమంత్రిగారు. వివేకాహత్యకు రూ.40కోట్ల సుపారీ ఇచ్చేంత ఆర్థికస్తోమత అవినాశ్ రెడ్డికి లేదు. అతనికి ఎవరినుంచి ఆ డబ్బు వచ్చింది, ఎవరి ద్వారా వచ్చిందో మీకు తెలియదా ముఖ్యమంత్రి గారు? వివేకానందరెడ్డి హత్యకేసు ఉచ్చునుంచి ముఖ్యమంత్రి దంపతులు తప్పించుకో లేరని. పదేపదే 'పైన దేవుడున్నాడు. కింద ప్రజలున్నారు' అనే ముఖ్యమంత్రి, ఇప్పుడైనా ఆ ప్రజలకు నిజం చెప్పాలి" అని రామయ్య డిమాండ్ చేశారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతోందని మేము ఎప్పుడో చెప్పాం. ఇప్పుడు నిజమని తేలింది. ఎవరిపై, ఏఏ నెంబర్లపై నిఘా పెట్టారో కేంద్ర సంస్థల చేత ఆడిట్‌కి సిద్ధమా?

\- పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే



## ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేయాలి

డోన్ మండలం టిడిపి నాయకులు "ఓటర్ లిస్ట్ అంశం" , "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం" అంశాలపై డోన్ మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ , డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి ,నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ కార్యదర్శి మల్లెంపల్లె జయ్యన్న, డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య , డోన్ మండలం టిడిపి ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు , యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి ,డోన్ మండలం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు ,కోట్రాయి వేంకటేశ్వర రెడ్డి , సీనియర్ టిడిపి నాయకులు ఎద్దుపెంట ఈశ్వరయ్య , తెలుగు యువత కమిటీ నాయకులు కమలాపురం రమేష్ , గుండాల నారాయణస్వామి ,తెలుగు యువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి ,ఉడుములపాడు నాగేంద్ర , డోన్ మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలు, తెలుగు యువత కమిటీ నాయకులు బబ్లూ యాదవ్ , డోన్ మండలం టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షులు వలసల రవి. ఎస్సీ సెల్ కమిటీ నాయకులు కొచ్చేరువు రామచంద్రుడు , మల్కాపురం శివయ్య ,చిన్న రామచంద్రుడు , వేంకటాపురం చంద్రుడు ,తెలుగు యువత కమిటీ నాయకులు మిద్దెపల్లె గోపాల్, ఉడుములపాడు శ్రీను, మల్లీశ్వరయ్య, తెలుగు యువత కమిటీ నాయకులు రంగనాయకులు, నక్కవాగులపల్లె పరమేశ్వరప్ప, ఎర్రగుంట్ల నారాయణ, తిమ్మాపురం సుధాకర్, బాలశేఖర్ యాదవ్, నక్కవాగులపల్లె బాలకృష్ణ, నక్కవాగులపల్లె వలిభాష, గుండాల రంగస్వామి, ఆవులదొడ్డి నాగరాజు, గుండాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తారక రత్న ఆరోగ్యం మెరుగుపడాలని బెంగళూరు నారాయణ హృదయలయ హాస్పిటల్ లో శ్రీ సిద్ధ వినాయక స్వామి కి ప్రత్యేక పూజలు చేయించి 101 కొబ్బరి కాయలు కొట్టిన శ్రీ సత్యసాయి జిల్లా పార్లమెంట్ ప్రధానకార్యదర్శి శ్రీ అంబికా లక్ష్మీనారాయణ , పాపన్న , నాయనపల్లి శేఖర్, గణేష్, టీడీపీ శ్రేణులు. అనంతరం ఆయన ఆరోగ్యం గురించి ఐసీయు డాక్టర్లతో మాట్లాడటం జరిగింది. త్వరలోనే ఆరోగ్యం కుదుట పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# వైసిపి ప్రభుత్వంలో చితికిపోతున్న వ్యాపారులు

### టిడిపి నేత కోటంరెడ్డి సంధ్య ఆగ్రహం

వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారులు అన్ని విధాలుగా చితికి పోయారని టిడిపి నేత కోటంరెడ్డి సంధ్య అన్నారు. జగన్మోహన్ రెడ్డి కరోనా కంటే ప్రమాదకారి అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం 6వ డివిజన్ లోని పప్పుల వీధిలో ఇదేం కర్మ రాష్టానికి కార్యక్రమాన్ని గుత్త అన్నపూర్ణ ఆధ్వర్యంలో కోటంరెడ్డిసంధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులతో ఆమె మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని నూతన సంస్కరణల వల్ల తాము



నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పన్నుల పేరుతో తమని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని వారు తెలిపారు. వ్యాపారులకు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అండగా ఉంటారని సంధ్య భరోసా కల్పించారు.

# భూ కబ్జాలకు కేరాఫ్‌గా రాయచోటి

- పేదలకు భూ పంపిణీ పేరుతో వైసిపి నేతల భూదందా
- అధికార పార్టీ నేతలకు తొత్తులుగా అధికార యంత్రాంగం
- విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

అసైన్మెంట్ కమిటీ పేరు చెబుతూ పేదలకు భూ పంపిణీ పేరుతో వైసిపి ప్రభుత్వం భూదందాకు తెరలేపిందని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు.గురువారం ఆయన రాయచోటి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా భూకబ్జాలు ఈ మధ్యకాలంలో పెరిగిపోయాయన్నారు. కలెక్టరేట్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలోనే 15 ఎకరాలు భూమిని వైసిపి నాయకులు ఆక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంఘటనను మనం చూశాం అన్నారు.ఈ సంఘటనపై అధికార పార్టీ నాయకులు వారితో మాకు ఎటువంటి సంబంధం లేదంటూ ప్రకటనలు ఇచ్చారని,అధికారులు కూడా వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్కరిని అరెస్టు చేసిన పాపాన పోలేదన్నారు.అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన వారిని అరెస్టు చేసే ఉద్దేశం కూడా ఈ పోలీస్, రెవెన్యూ యంత్రాంగానికి లేదన్నారు.ఈ కబ్జా సంఘటనలు మరొక ముందే అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ నేతలకు భూములను చేసే ప్రక్రియలో భాగంగా పేదలకు భూ పంపిణీ పేరుతో ఈ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు.గడచిన 12 సంవత్సరాలుగా అసైన్మెంట్ కమిటీలు అనేటివి జరగలేదని చెప్పారు. అయితే ఈ మధ్యకాలంలో వైసీపీ నేతలు గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రభుత్వ భూములను ఆక్రమించి,దొంగ డికెటి పట్టాలు సృష్టించి,కోట్లాది రూపాయలు విలువచేసే వేలాది ఎకరాలను ఆన్లైన్ చేసుకొని పెద్ద ఎత్తున బ్యాంకులలో రుణాలు పొందిన దాఖలాలు కూడా మనం చూస్తున్నామన్నారు. ఈ భూ దందా ఏ స్థాయిలో ఉందంటే వీరికి ఉన్న గైడ్ లైన్స్ ను పక్కనపెట్టి భూదందాకు తెరలేపుతున్నారన్నారు. ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం భూమి ఉన్నవారికి ఇవ్వకూడదని,పక్క మండలం వారికి,పక్కన నియోజవర్గం వారికి భూపట్టాలు ఇవ్వకూడదని ఇలా ఎన్నో గైడ్ లైన్స్ అందులో ఉన్న వాటిని పక్కనపెట్టి వాటిని తమకు అనుకూలంగా మార్చుకొని అసైన్మెంట్ కమిటీ పేరుతో వైసీపీ నేతలకు,కార్యకర్తలకు భూమి పంచేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధమైందన్నారు.రేషన్ కార్డులను మార్చుకొని తమకు భూమి లేదంటూ వందల ఎకరాలు భూములు ఉన్నవారు కూడా నేడు భూపట్టాలు తీసుకునేందుకు ఆక్రమ మార్గాలలో పయనిస్తున్నారని ఆరోపించారు. అసైన్మెంట్ కమిటీ పేరుతో వందల ఎకరాలు భూధందాకు పాల్పడేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ పంపిణీ చేపట్టే రెవిన్యూ అధికార యంత్రాంగం పట్టాలు ఇవ్వనున్న వారి జాబితాను గ్రామ సచివాలయంలో ప్రదర్శించగలరా అని ఆయన ప్రశ్నించారు.మీరు భూమి పట్టాలు ఇవ్వనున్న పేదల జాబితాను ఇవ్వగలరా వీరందరికీ ఎటువంటి భూములు లేవని,వీరంతా నిరుపేదలని చెప్పగలరా.వారి తండ్రుల పేరుతో ఎవరికీ భూములు లేవని నిరూపించగలరా అని ఆయన అధికారులను ప్రశ్నించారు. విఆర్ఓ నుండి జిల్లా కలెక్టర్ వరకు ఏ అధికారి తప్పు చేసిన భవిష్యత్తులో వారికి ఇబ్బందులు తప్పవనే విషయాన్ని గుర్తుంచుకొని భూ పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలన్నారు. భూకబ్జాలపై ఇప్పటికీ ప్రభుత్వం సమాధానం చెప్పలేక ఉందని గతంలో ఉన్న కడప జిల్లా అయినా సరే,ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా అయినా సరే ఎక్కడ చూసినా మండలం నుండి జిల్లా స్థాయి వరకు భూకబ్జాలు మితిమీరిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష,మాజీ జెడ్పీటీసి మల్లు నర్సారెడ్డి,పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ,రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి ,రెడ్డెయ్య యాదవ్, జిలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, కార్యకర్తలు, దేవగుడి కుటుంబాలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> కళా తపస్వి విశ్వనాథ్‌గారు కన్నుమూయడం తెలుగు చలనచిత్ర పరిశ్రమకి తీరని లోటు. అత్యద్భుత చిత్రాలని తెరకెక్కించి, తెలుగు చలనచిత్ర పరిశ్రమకే వన్నెతెచ్చిన దిగ్దర్శకుడు దివంగతులవడం చాలా బాధాకరం. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# 8వ రోజు పాదయాత్ర ఇలా





టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర 8వ రోజు శుక్రవారం ఉదయం పూతలపట్టు నియోజకవర్గం, మొగిలి ఈశ్వరాలయం నుంచి ప్రారంభించారు. కాగా బస ప్రాంతంలో తనని కలవడానికి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి లోకేష్ సెల్ఫీలు దిగారు. యువనేతను ఆప్యాయంగా పలకరించి సెల్ఫీ ఇవ్వడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తర్వాత స్వయంభు శ్రీ మొగిలీశ్వరస్వామి దేవస్థానంలో లోకేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజల మధ్య పాదయాత్ర ప్రారంభించారు. బలిజపల్లి గ్రామస్తులతో లోకేష్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వెంకటగిరి జామీయా మసీదులో ప్రార్థనలు చేశారు. బంగారుపల్లిలో లోకేష్ బహిరంగసభలో ప్రసంగించారు. రాత్రి వజ్రాలపురంలో బస చేశారు. కాగా పలమనేరు సమీపంలోని గాంధీనగర్ క్రాస్ వద్ద గురువారం పాదయాత్రగా వస్తున్న లోకేశ్‌ను బీజేపీ నేతలు కలిసి సంఘీభావం తెలిపారు. చిన్న వయసులో పాదయాత్ర చేస్తున్న లోకేశ్ భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు గుత్తా నారాయణస్వామి నాయుడు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, దీనదయాళ్, పలువురు నేతలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు మొగిలి ప్రజల ఘన స్వాగతం



పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలో నారా లోకేష్ పాదయాత్ర 8వ రోజుకు చేరుకుంది. మొగిలి గ్రామంలో నారా లోకేష్ కు శుక్రవారం ప్రజలు ఘన స్వాగతం పలికారు. నారా లోకేష్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి బాగోవులను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మరియు తదితర టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రతో వైసీపీలో వణుకు



యువగళం పేరుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రలో అప్పుడే వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో వణుకు మొదలైందని సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు, టీడీపీ శ్రీకాకుళం నియోజకవర్గ యువనాయకులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలోని తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 8వ రోజు కొనసాగుతోందన్నారు. 7వరోజు గురువారం పలమనేరులో రోడ్డుపై పాదయాత్ర నిర్వహిస్తున్నారంటూ పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రచార వాహనాన్ని సీజ్ చేసేందుకు యత్నించారని ఇటువంటి దుర్మార్గాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. పోలీసుల యత్నాన్ని టీడీపీ శ్రేణులు, ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారని, దీంతో పోలీసులు వెనక్కి తగ్గి, ప్రచార రథాన్ని విడిచిపెట్టారని వివరించారు. తిరిగి పలమనేరులోని రామాపురం నుంచి పాదయాత్ర ప్రారంభమయిందని వివరించారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు టీడీపీ వైపే ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబునాయుడును సీఎం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీ కుట్రపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసీపీ మునిగిపోతున్న నావ అని అందుకే ఒక్కొక్కరుగా నాయకులు సైతం బయటకు వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నరని వివరించారు. యువగళం పాదయాత్రను అడ్డుకోవాలనుకోవడం అరచేతితో సూర్యున్ని ఆపాలనే నిర్ణయం లాంటిదేనని గొండు శంకర్ అన్నారు.

## యువగళం పాదయాత్ర కమిటీలో కె కె. చౌదరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4000 కిలోమీటర్ల లక్ష్యంగా చేపట్టిన "యువగళం" పాదయాత్ర కమిటీలో చిట్వేలి మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు కె కె చౌదరి కి అవకాశం దక్కింది. గత వారం రోజులుగా పాదయాత్రలో నారా లోకేష్ తో ఆయన కలిసి నడుస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కే కే చౌదరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా వ్యతిరేక విధానాలపైన, విద్యార్థి, యువత, నిరుద్యోగుల పక్షాన యువగళమై లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. ఈ పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యే గొప్ప అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, పార్టీ అభివృద్ధిలో మరింత బాధ్యతను పెంచిందని తెలియజేశారు. ఈ పాదయాత్రకు మహిళలు హారతులతో, యువత కేరింతలతో ప్రతిరోజు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. పాదయాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ప్రభుత్వంలో వణుకు మొదలైందని అన్నారు. ఈ పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో పెను మార్పులు తీసుకువస్తుందన్నారు.

## 'కాగిత' బంటుమిల్లి పర్యటన

పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం బంటుమిల్లి లో శుక్రువారం తెలుగుదేశం పార్టీ పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం బంటుమిల్లి లో తెలుగుదేశం పార్టీ పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని వైసిపి చేస్తున్నటువంటి అరాచకాల గురించి స్థానిక ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలతో మమేకమైయ్యారు.

## టిడిపి అండగా ఉంటుంది: లోకేశ్



బంగారుపాళ్యం మండలంలోని మొగిలి గ్రామ సమీపంలో టేకుమంద గ్రామానికి చెందిన ఒక కుటుంబం నారా లోకేష్ ను శుక్రవరం కొలిశారు. రోడ్డు ప్రమాదంలో పరదేశి అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త జూన్ 5 2020 న మృతి చెందాడు. అప్పటినుండి కుటుంబం రోడ్డున పడాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు నారా లోకేష్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని నారా లోకేష్ భరోసా కల్పించారు.

## బడుగు బలహీన వర్గాలకు ఇదేమి ఖర్మ: మాజీ మంత్రి



బడుగు బలహీన వర్గాలకు ఇదేమి ఖర్మ అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురు మండలం ఈదరాడలో గ్రామశాఖ అధ్యక్షులు కంచి విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో శుక్రవారం నఆయున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో వైసీపీ పాలనలో బడుగు బలహీన వర్గాల వారు ఇబ్బందులు ఎదురకొంటున్నారు అని ఆరోపించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. గొల్లపల్లి మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1943



పద్మా సుబ్రహ్మణ్యం జన్మదినం. ప్రసిద్ధ భరతనాట్య కళాకారిణి. ఈమె పరిశోధకురాలు, నృత్య దర్శకురాలు, సంగీత దర్శకురాలు, రచయిత్రి.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### జెడ్పీ హైస్కూల్ ఏర్పాటు

నారావారిపల్లె చుట్టూ ఉన్న 12 గ్రామాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం చంద్రగిరికి 16 కి.మీ. వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులు తొలగించడం కోసం అందరికీ అందుబాటులో రంగంపేటలో 1974లోనే జెడ్పీ హైస్కూల్ ఏర్పాటు చేయించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

శనివారం, 4 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



### మహిళలకు ఆస్తిలో సమాన హక్కు

1986లో "హిందూ వారసత్వ చట్టం"లో మార్పులు తేవడం ద్వారా తనను 'అన్నా' అని పిలిచి ఆదరించిన ఆడపడుచులకు వారి వారసత్వ ఆస్తిలో సమానహక్కుని కల్పించి 'అన్నా' అనే పదానికి నిర్వచనం చెప్పిన నాయకుడు ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## జగన్ సర్కార్‌కు శతకోటి శాపాలు

ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలు, అంతర్గత కుమ్ములాటలు, దీనికి తోడు జగన్ పాలన, అడ్డదిడ్డమైన విధానాలు, అర్థం పర్థం లేని నిర్ణయాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో శాపాలుగా మారనున్నాయి. వీటన్నింటికి ముఖ్యమంత్రిగా జగనే బాధ్యుడు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చివేతతో కర్కశ మనస్తత్వాన్ని చాటి చెప్పి తన పాలన ఎలా ఉండబోతుందో సంకేతాలు పంపారు. రాష్ట్ర రాజధాని అమరావతి పై మూడు ముక్కలాట ప్రారంభించారు.రాష్ట్ర అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీశారు. శరవేగంగా సాగుతున్న పోలవరం పనులకు బ్రేకులు వేశారు. ఉద్యోగుల నిరసనలపై ఉక్కు పాదం మోపారు. టీచర్లను హింసించి, వేధించి బద్ధ శత్రువులుగా చేసుకున్నారు. గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన నిధులను లాగేసుకొని సొంత పార్టీ సర్పంచ్లను నానా తిప్పలు పెడుతున్నారు. మున్సిపాలిటీలలో కూడా ఇదే తతంగం. బిల్లుల చెల్లింపులు అంతకంటే లేవు. దీనితో సొంత పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మండి పోతున్నారు. ఇలా ఒకటి రెండు కాదు కర్ణుడికి శాపాల్లా సీఎం జగన్‌ను వేధిస్తున్నాయి. ప్రజల్లో తీవ్ర ఆ గ్రహం వ్యక్తం అవుతుంది. గతంతో పోలిస్తే ఉప్పు, పప్పు, బియ్యం, వంటలు నెలలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి పోయాయి. పెట్రోల్ పై వేస్తున్న వాతలను జగన్ సర్కార్ తగ్గించుకుంటే నిత్యవసర సరుకుల ధరలు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచించే విషయమే జగన్ మర్చిపోయారు. బటన్ నొక్కి కోట్లు గుమ్మరించడం పైనే ధ్యాస పెట్టిన జగన్‌కు ఇవన్నీ చిన్నపాటి విషయాలుగా కనిపి స్తున్నాయి. బొంతో ఒరియా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 52 తో ఏజెన్సీ పరిధిలోని స్థానిక గిరిజనులు మండిపోతున్నారు. ఇకపోతే రైతుల సంగతి చెప్పనక్కర్లేదు. ధాన్యానికి మద్దతు ధరలు దక్కడం లేదన్న ఆందోళన వారిలో నెలకొంది. రైతు భరోసా కేంద్రాల్లో దోపిడీ జరుగుతున్నది. ధాన్యం సేకరణలో 80 కేజీలకు నాలుగు కేజీలు, 100 కేజీలకు 5 కేజీలు అదనంగా తీసుకోవడంతో వారు ఆవేశంతో ఊగిపోతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, గంగవరం పోర్టు అదానికి అప్పగింత, రైల్వే జోన్ ఉద్యమాలు ఉత్తరాంధ్రలో జోరు అందుకున్నాయి. కార్మికుల ఆందోళన ప్రభావం ఇతర వర్గాలపై కూడా తప్పకుండా ప్రభావం చూపే అవకాశం ఉంది. జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించక పోవడం, వేతన సవరణపై ఉద్యోగ సంఘాలు వెలిబుచ్చుతున్న అసంతృప్తి సమాజంలోని మిగతా వర్గాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇవన్నీ తెలిసినా జగన్ ఇంకా మొండి గానే వ్యవహరిస్తున్నారంటే 151 సీట్లు గెలుచుకున్న తనకు డోకా లేదని ఆయన భావిస్తున్నట్టు కనిపిస్తోంది.

# మీరంతా వద్దు, అధికారమే ముద్దు అంటున్న జగన్




జీవి రెడ్డి టిడిపి జాతీయ అధికార ప్రతినిధి

రాజకీయాలలో అధికారమే పరమావధి. దానిని దక్కించుకోవడానికి, దక్కిన తర్వాత నిలబెట్టుకోవడానికి ఎటువంటి అఘాయిత్యాలకైనా తెగిస్తారు. దీని ఉదాహరణగా చరిత్రలో ఎన్నో సంఘటనలు మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వర్తమాన రాజకీయాల్లో సైతం ఇందుకు చాలానే ఉదాహరణలు ఉన్నాయి. ప్రస్తుతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడుకోవాలి. తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా అడ్డదారుల తొక్కి తరతరాలకు కావాల్సినంత సంపాదించుకొని కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈ కేసుల్లో జైలు జీవితం గడిపిన జగన్ బెయిలుపై బయటకు వచ్చినా సిబిఐ, ఈడీ కత్తులు వేలాడుతూనే ఉన్నాయి. జగన్ ఎంతటి మొండి వాడో , శాడిస్టో అంతకంటే ఎక్కువగా అధికార మదాన్ని నెత్తికి ఎక్కించుకున్న వ్యక్తి. అధికారాన్ని కాపాడుకోవడానికి ఎంతటికైనా తెగిస్తాడన్నది ముమ్మాటికీ నిజం. ఇందులో బంధుప్రీతికి ఆస్కారమే లేదు. తల్లి, చెల్లి, బాబాయ్ వంటి వరుసలు ఏమాత్రం ఆయనకు గుర్తుకు రావు. జగన్ పై ఉన్న కేసుల్లో భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. జరగరానిది జరిగితే మళ్ళీ జైలుకు వెళ్లాల్సి వస్తుందేమోనన్న అనుమానంతో జగన్ తన తల్లిని, చెల్లిని దూరంగా పెట్టాడు. తన భార్య భారతి మాత్రమే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే విధంగా మార్గం సుగమం చేసుకున్నాడు. ఎలా జరిగిందో ఏమిటో తెలియదు గానీ బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యతో తండ్రి బంధువుల తరపు నుంచి ముఖ్యమంత్రి పదవికి ఎటువంటి పోటీ లేకుండా పోయింది. తండ్రి రాజశేఖర్ రెడ్డి హితులను, అభిమా నులను, శ్రేయోభిలాషులను పక్కకు తప్పించేసాడు జగన్. భవిష్యత్తులో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎటువంటి తిరుగుబాటు రాకుండా వాళ్లందర్నీ అణగదొక్కేశాడు. జీతగాళ్ల మాదిరిగా పనిచేసే వాళ్ళను మాత్రం తనతో అట్టి పెట్టుకున్నాడు. సోనియాగాంధీపై తిరుగుబాటు చేసి సొంత పార్టీ ఏర్పాటు చేసినప్పుడు విమర్శించిన వాళ్లను దూరంగా నెట్టేసాడు. తన కష్టాల్లో ఉన్నప్పుడు, జైలు జీవితం గడిపినప్పుడు తోడుగా ఉన్న వాళ్లను మర్చిపోయినట్టు నటిస్తూ దూరంగా జరిగిపోయాడు. రాజకీయాల్లో ఉచ్చ, నీచాలు, నీతి నియమాలు ఉండవని జగన్ నిరూపించాడు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో స్నేహంగా ఉన్నట్టు జగన్ నటిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నాడు. అయితే ఎంత కాలం నటించగలడో తెలీదు. జగన్ ఏమాత్రం తోకజాడిం చినా బిజెపి కేంద్ర నాయకత్వం ఎట్టి పరిస్థి తుల్లోనూ సహించే ప్రసక్తి లేదు. బిజెపి ప్రస్తుత అనుసరిస్తున్న వ్యూహాలు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. జగన్ ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్ళేది రాష్ట్ర ప్రయోజనాలు కాదన్నది అందరికీ తెలుసు. తనపై ఉన్న కేసుల తుట్టెను కేంద్రం కదల్చకుండా జాగ్రత్త పడటాని కి జగన్ ఢిల్లీ యాత్రల ప్రధాన ఉద్దేశ్యం.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య పోరాటం జరుగుతోందని వ్యాఖ్యానిస్తున్న ముఖ్యమంత్రి జగన్ పైవర్గాలకు చెందిన విదేశీ విద్య ఆశ, ఆకాంక్షలపై 4 సంవత్సరాలు ఎందుకు నిర్లక్ష్యం వహించారో వివరించాలి. -నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి

## జగన్ రైతుసంక్షేమం అంతా ప్రకటనలకే పరిమితం: పత్తిపాటి పుల్లారావు



జగన్ రైతు సంక్షేమంతా ప్రకటనలకే పరిమితమైందని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. "రాష్ట్రంలో పత్తి, మిరప రైతులు తీవ్రసంక్షోభంలో కూరుకుపోయారన్నారు. రూ.3వేలకోట్లతో ఏర్పాటుచేస్తానన్న ధరల స్థిరీకరణ నిధి, రూ.4వేలకోట్ల ప్రకృతి విపత్తుల సహాయనిధి ఏమైందో జగన్ చెప్పాలన్నారు. రైతులు పంటలుకోల్పోయి నష్టపోతున్నా ముఖ్యమంత్రికి పట్టడంలేదని, రైతుభరోసా కేంద్రాలు రైతుదగా కేంద్రాలుగా మారాపోయాయన్నారు.

ప్రభుత్వం తమను ఎప్పుడు ఆదుకుంటుందా అని పత్తి, మిరప రైతులు కళ్లు కాయ లు కాచేలా ఎదురుచూస్తున్నారని మండిపడ్డారు.

2022లో భారీవర్షాలు, తుపాన్ల కారణంగా పత్తి, మిరప రైతులు తీవ్రంగా నష్టపోయారు. గులాబిపురుగుతో పత్తి, నల్లితో మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. చంద్రబాబు నాయుడు గుంటూరుజిల్లాలో పర్యటించి, పత్తి మిరప రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో చిలకలూరిపేట మంత్రి పల్నాడు జిల్లా కలెక్టర్ తో హడావుడిచేసి, తరువాత రైతుల్నిగాలికి వదిలేశారు. ప్రభుత్వం ఎప్పుడు స్పంది స్తుందా, ఎప్పుడు తమను ఆదుకుంటుందా అని పత్తి, మిరప రైతులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారన్నారు.

16లక్షల32వేల ఎకరాల్లో పత్తిసాగైతే, కర్నూలు జిల్లాలో 6.55లక్షల ఎకరాల్లో పత్తి సాగుచేశారు. పల్నాడుజిల్లాలో 2.75లక్షల ఎకరాల్లో, అనంతపురం జిల్లాలో 1.70లక్ష ల ఎకరాల్లో, కడపజిల్లాలో 1.07లక్షల ఎకరాల్లో, ప్రకాశం జిల్లాలో 1.02లక్షలఎకరాల్లో, ఎన్టీఆర్ జిల్లాలో 92వేల ఎకరాల్లో, నంద్యాలజిల్లాలో 75వేలఎకరాల్లో, గుంటూరు జిల్లా లో 65వేలఎకరాల్లో పత్తిసాగుచేశారు. కల్తీ విత్తనాలు, కల్తీఎరువులు, గులాబిపురుగు, తెగుళ్లతో పత్తిరైతులు తీవ్రంగా నష్టపోయారు. దిగుబడి కూడా సగానికి పైగా పడిపో యింది. పత్తిరైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి తలెత్తినా జగన్ రెడ్డిలో చలనం లేదు.

రాష్ట్రవ్యాప్తంగా 5.55లక్షల ఎకరాల్లో మిరప సాగుచేశారు. పల్నాడుజిల్లాలో 1,39,300 ఎకరాల్లో సాగుచేశారు. కర్నూల్లో 1,26,200ఎకరాల్లో, ప్రకాశం జిల్లాలో69,330 ఎకరాల్లో, అనంతపురం జిల్లాలో 67,990 ఎకరాల్లో, ఎన్టీఆర్ జిల్లాలో 45వేలఎకరాల్లో, నంద్యాల జిల్లాలో 45వేల ఎకరాల్లో, గుంటూరుజిల్లాలో 40వేలఎకరాల్లో మిరప వేశారు. గత ఏడాది 4.60లక్షల ఎకరాల్లో మిరపవేశారు. ఈ ఏడాది సాగువిస్తీర్ణం పెరిగింది. ప్రధాన వాణిజ్యపంట అయిన మిరపకు కూడా అంతుపట్టని తెగుళ్ల సోకాయి. మిరప పంటను తెగుళ్ల, పురుగులు నాశనంచేస్తున్నా, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఏంచేస్తున్నా రో తెలియడంలేదు? ప్రభుత్వం రైతుల్ని ఆదుకునేదిశగా, తెగుళ్ల, పురుగుల నివారణ కు ఎలాంటిచర్యలు తీసుకోలేదు. పంట చేతికొచ్చేసమయానికి మిర్చిధర తగ్గిపోతోంది. వారం క్రితం క్వింటాల్ మిర్చి ధర రూ.18వేలనుంచి రూ.22వేలుంటే, ఇప్పుడు రూ.15వేలకు పడిపోయింది. ధరలు పడిపోతున్నా ప్రభుత్వం స్పందించే స్థితిలో లేదు. మిర్చి, పత్తిరైతులే కాదు, ఇతర వాణిజ్యపంటలు వేసిన రైతుల్ని కూడా జగన్ సర్కార్ గాలికి వదిలేసిందని విమర్శించారు.

64లక్షలమందికి రైతుభరోసా ఇస్తామన్న ప్రభుత్వం, కేవలం 46లక్షల మందికే ఇస్తూ, దగాచేస్తోందన్నారు. రైతుభరోసా కింద రూ.13,500 ఇస్తానన్న జగన్ రెడ్డి, రూ.7,500లతో సరిపెట్టాడు. ఒక్కో రైతు జగన్ రెడ్డి నిర్వాకంతో ఏటా రూ.30వేలవరకు నష్టపోతు న్నాడు. జగన్ ప్రకటనల్లో చూపుతున్న ఆర్భాటం, రైతులకు అందించే సాయంలో చూపడంలేదు. జగన్ ప్రభుత్వంలో కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కౌలురైతులకు రైతుభరోసా సాయంలేదు. పండించిన పంటఉత్పత్తులు అమ్ముకునే అవకాశంలేదు. టీడీపీప్రభుత్వంలో రైతులకు అన్నిరకాల వ్యవసాయ పనిముట్లు, యంత్రపరికరాలు, ట్రాక్టర్లు, మైక్రో ఇరిగేషన్ సామగ్రిని 70, 80శాతం సబ్సిడీపై అందించాము. జగన్ రెడ్డి వచ్చాక ఒక్కరైతుకి కూడా ఎలాంటి పరికరం అందించింది లేదు.

ప్రకృతివ్యవసాయం చేసే రైతులకు చంద్రబాబు అన్నివిధాల అండగా నిలిచారు. జగన్ పాలన రైతాంగానికి శాపంగా మారింది. ఆఖరికి ఉచిత విద్యుత్ కి కూడా మంగళంపాడే పరిస్థితికి వచ్చారు.

రైతులు వ్యవసాయంమానేస్తే తీవ్రమైన సంక్షోభం తలెత్తుతుందనే వాస్తవాన్ని ముఖ్యమంత్రి గ్రహించాలి. ఇప్పటికైనా జగన్ మొద్దునిద్ర వీడి, తాడేపల్లి ప్యాలెస్ వీడి రైతుల వద్దకు వెళ్లాలి. పంటనష్టపోయిన మిర్చిరైతులకు ఎకరాకు రూ.50వేలు, పత్తిరైతులకు ఎకరాకు రూ.40వేల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సొంత పార్టీ నేతలే జగన్ లక్ష్యం: తెనాలి శ్రావణ్ కుమార్



జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిస్థితి మునిగిపోయే నావను తలపిస్తోందని మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. సొంతపార్టీ నేతలే లక్ష్యంగా ప్రభుత్వం డిటెక్టివ్ ఏజెన్సీలా పనిచేస్తోందన్నారు. గతంలో టిడిపి అధినేత చంద్రబాబు, జగన్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని ప్రధానికి లేఖరాశారు. దానిపై అధికారపార్టీ ఎదురుదాడి చేసి, అడ్డగోలుగా బుకాయించింది. టీడీపీనేత పయ్యావుల కేశవ్ కూడా తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని చెప్పారు. గతంలో టీడీపీ చెప్పింది నిజమేనని ఇప్పుడు వైసీపీఎమ్మెల్యేలు బహిరంగపరిచారన్నారు. దొంగచాటుగా ప్రభుత్వం సొంతపార్టీనేతలతో పాటు, ప్రతిపక్షనేతల జీవితాలపై నిఘాపెట్టిందన్నారు. నెల్లూరుజిల్లాతో పాటు, కృష్ణా, కర్నూలు జిల్లాల్లోని వైసీపీనేతలు ఫోన్ ట్యాపింగ్ పై నోరువిప్పారు. వైసీపీని వీడటానికి చాలామంది ఎదురుచూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ జరగలేదని ప్రభుత్వాన్ని సమర్థించిన మాజీమంత్రి పేర్నినాని వచ్చే ఎన్నికల్లో ధైర్యంగా తానే పోటీచేయగలడా? ధర్మానప్రసాదరావు, బొత్స సత్యనారాయణ లాంటి సీనియర్లు కూడా పార్టీని వీడి సొంతంగా గ్రూపులుకట్టే స్థితికి వచ్చారు. మరోమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా ఇప్పటికే తనకు అనుకూలమైన ఎమ్మెల్యేలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం ఉన్నవారెవరూ వైసీపీ జెండా మోయడానికి సిద్ధంగా లేరు. వైనాట్ 175 అంటున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో 5 లేదా 7 స్థానాలు మాత్రమే వస్తాయన్నారు.

## జగన్ అనే విపత్తుతో కుంగిపోయి రైతులు

మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



ప్రకృతి విపత్తులకు ఎదురొడ్డి నిలిచిన ఏపీ రైతులు జగన్ అనే విపత్తుతో కుంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలుగురైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. "2019లో అధికారంలోకి వచ్చింది మొదలు జగన్ ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యాడు. రైతులకు తానిచ్చిన హామీల్ని జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించాడు. రాష్ట్రంలో వ్యవసాయశాఖ ఉందని రైతులు మరిచిపోయారు. సాగుకి వాతావరణం అనుకూలించినా, జగన్మోహన్ రెడ్డి బాధ్యతారాహిత్యం రాష్ట్ర రైతాంగాన్ని నాశనం చేసింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అనేకసర్వేలు రాష్ట్ర రైతుల దీనస్థితిని కళ్లకు కడుతున్నాయి. ఏపీలో నూటికి 93.5శాతం మంది రైతులు అప్పులఊబిలో కూరుకు పోయారని సర్వేలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగాఉన్న రైతుల సగటుఅప్పు రూ.74,500లు అయితే, ఏపీ రైతుల సగటు అప్పు మాత్రం రూ.2,45,500లు ఉంది. ఆంధ్రప్రదేశ్ రైతు ఆత్మహత్యల్లో 3వస్థానంలో ఉంది. కానీ జనాభాపరంగా చూస్తే రైతుఆత్మహత్యల్లో ఏపీ తొలిస్థానాన్నే మించిపోతుంది. వ్యవసాయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర రైతాంగానికే ఎందుకిన్ని సమస్యలు, అవస్థలు?

వ్యవసాయంలో నైపుణ్యం చూపి, మేలైన పంటలుపండించే ఆంధ్రప్రదేశ్ రైతులకు జగన్ రెడ్డి రూపంలో పెద్దవిపత్తు వచ్చిపడింది. ప్రకృతి విపత్తులను తట్టుకుని పంటలు పండించే రాష్ట్రరైతులు, పాలకుల నిర్లక్ష్యానికి బలవుతున్నారు. రైతులకు సమస్యలు వచ్చినప్పుడు, పంటలు నాశనమైనప్పుడు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? పల్నాడుజిల్లాలో అత్యధికంగా మిరప సాగుచేస్తారు. తర్వాత కర్నూల్లో ఎక్కువ గా సాగుచేస్తారు. ఈ ఏడాది 4.38లక్షలఎకరాల్లో మాత్రమే మిరప సాగుచేశారని ప్రభుత్వలెక్కలు చెబుతున్నా, వాస్తవంలో 5లక్షల ఎకరాలకు పైనే సాగుచేశారు. నల్లి, తామరతో మిర్చిపంట దారుణంగా దెబ్బతింటోంది. ఒక్కో మిరపపువ్వులో 50 నుంచి 100వరకు సూక్ష్మమైన నల్లిపురుగులు ఉంటున్నాయి. ఆకుకి అడుగుభాగాన ఎర్రతామర అనే క్రిమిచేరి రసాన్ని పీల్చేసి, మొత్తం మొక్కే నిర్జీవమయ్యేలా చేస్తోంది. ఈ విధంగా కొత్తరకం తెగుళ్లతో మిర్చిపంట దెబ్బతింటుంటే, వ్యవసాయశాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయశాఖ ఏంచేస్తున్నాయి? నల్లి, తామర, ఇతరపురుగుల నివారణకు అవసరమైన పురుగుమందుల్ని, ఎరువుల్ని ప్రభుత్వం ఎందుకు ఉత్పత్తిచేయలేకపోయింది? ల్యాండ్, శాండ్, మైన్, వైన్ లాంటి వాటిని దోచుకోవడంతోనే ప్రభుత్వానికి సరిపోతోంది తప్ప, రైతులగురించి ఆలోచించే తీరిక లేదు. వ్యవసాయశాస్త్రవేత్తల బృందం వచ్చి తమపొలాలు పరిశీలించి, పంటఉత్పత్తికి పొలంపనికొస్తుందా లేదా అనిచెప్పే స్థితిలోలేరని రైతులు వాపోతున్నారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి, మిర్చిరైతులు తీవ్రంగా నష్టపోయారు. రూ.1600లకు అమ్మే లీటర్ పురుగుమందుని రూ.3వేలకుకొని రైతులు దెబ్బతింటున్నారు. మిరప పంటకు పూత, పిందె రావాల్సిన దశలో రాకపోతే, ప్రభుత్వం ఏడీస్థాయి అధికారుల్ని క్షేత్రస్థాయి పరిశీలనకు పంపి చేతులు దులుపుకుంది. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు ఉన్న నంద్యాల ఎంపీ బ్రహ్మానందరెడ్డి విత్తనతయారీ కంపెనీ విత్తనాలు వేసి పత్తి రైతులు దెబ్బతిన్నారు. దానిపై వ్యవసాయశాఖతో పరిశోధన చేయించి, పత్తిరైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఏమీ పట్టనట్టు ఊరుకుంది. రైతులకు అండగా ఉండి, వారికి ధైర్యం చెప్పాల్సిన ప్రభుత్వమే వ్యవసాయాన్ని గాలికి వదిలేయడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ రైతులకు అండగా నిలిచి, వారికి ధైర్యం చెప్పేందుకు కృషిచేస్తున్నాం. కొద్దిరోజుల్లో టీడీపీప్రభుత్వం వస్తుందని, రైతుల్ని ఆదుకుంటుందని భరోసా కల్పిస్తున్నాం. గతవారం పల్నాడు జిల్లాలో టీడీపీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ పర్యటించింది. ఈనెల రెండోవారంలో ఉత్తరాంధ్రలో పర్యటించబోతోంది. టీడీపీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి, రైతులకున్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని ఆయన మండిపడ్డారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఢిల్లీలో వాయుకాలుష్యం బాగా పెరిగింది. తగ్గించడానికి ప్రభుత్వం ఎంతగా శ్రమిస్తున్న ఫలితం దక్కడం లేదు. ప్రజలు పూర్తిగా సహకరించినప్పుడే ఈ సమస్య తీరుతుంది.

- కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి



# ఎల్ఐసీ, ఎస్‌బిఐలకు భయంలేదు

## 'అదానీ' ఉదంతంపై ఆర్థికశాఖాధికారి




న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్ పతనం వల్ల ప్రభుత్వ రంగ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలకు వచ్చే ప్రమాదం పరిమితం అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి శుక్రవారం ఎన్‌డిటివికి చెప్పారు. "మీరు ప్రస్తుతం వార్తల్లో ఉన్న కంపెనీల్లో ఒకదానిని సూచిస్తుంటే, మేము వ్యక్తిగత కంపెనీల అదృష్టాన్ని గురించి వ్యాఖ్యానించము. అవి వారి సొంత బలం, బలహీనతపై పెరుగుతాయి, తగ్గుతా"యని ఆర్థిక కార్యదర్శి సోమనాథన్ ఎన్‌డిటివికిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. "ఏదైనా కంపెనీకి ఎల్ఐసీ లేదా ఎస్‌బిఐ ఎక్స్పోజర్ బ్యాంకుల్లో లేదా బీమా పాలసీల్లో పెట్టుబడిదారుడికి ఆందోళన కలిగించే స్థాయి కంటే చాలా తక్కువగా ఉందని, ఇది చాలా చిన్నదని, ఒక కంపెనీ విధి ఈ సంస్థల్లో దేనినీ గణనీయంగా ప్రభావితం చేయదని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల జాతీయ బ్యాంకులు లేదా బీమా కంపెనీల్లో డిపాజిటర్లు లేదా పాలసీ దారులు లేదా పెట్టుబడిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లే"దని ఆయన అన్నారు. స్టాక్ మార్కెట్‌లో దిగజారిన అదానీ గ్రూప్‌పై మోసం ఆరోపణలపై పార్లమెంటులో చర్చ, దర్యాప్తును డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దాడిని పెంచడంతో ఈ ప్రకటన వచ్చింది. 120 బిలియన్ డాలర్లకు పైగా మార్కెట్ క్యాపిటలైజేషన్ కుప్పకూలిన సమ్మేళనంలో ఎల్ఐసీ 4 బిలియన్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టింది. గ్రూప్ విలువలో దాదాపు సగం అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్, పడిపోతున్న షేర్లపై బెట్టింగ్ ద్వారా డబ్బును సంపాదించింది. దేశంలోని అతిపెద్ద ఫైనాన్షియర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ సమ్మేళనంలోని కంపెనీలకు 2.6 బిలియన్ డాలర్ల వరకు రుణాలు ఇచ్చింది లేదా నిబంధనల ప్రకారం అనుమతించిన దానిలో సగం, పేరులేని మూలాన్ని ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ న్యూస్ నివేదించింది. వివరణ కోసం బ్యాంక్ కంపెనీని సంప్రదించినట్లు రాయిటర్స్ నివేదించింది. ఎల్ఐసీ, ఎస్‌బిఐలను కీలక పెట్టుబడిదారులకు చేర్చే పోర్ట్స్-టు-ఎనర్జీ వ్యాపార సామ్రాజ్యంపై వచ్చిన ఆరోపణలపై పార్లమెంటరీ ప్యానెల్ లేదా సుప్రీంకోర్టు నియమించిన కమిటీతో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ శుక్రవారం అన్నారు. అదానీ గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలవంతం చేసిన ఎల్ఐసీ, ఎస్‌బిఐ, ఇతర సంస్థలను స్వతంత్ర దర్యాప్తు మాత్రమే కాపాడుతుందని ఆయన అన్నారు. హిండెన్‌బర్గ్ లేవనెత్తిన ఆందోళనలపై అదానీ గ్రూప్ ప్రతిస్పందనను సమీక్షిస్తున్నట్లు సోమవారం ఎల్ఐసీ తెలిపింది. బీమా సంస్థ ఫ్లాగ్‌షిప్ అదానీ సంస్థలో 4.23 శాతం వాటాను కలిగి ఉంది, దాని ఇతర ఎక్స్‌పోజర్లలో అదానీ పోర్ట్స్‌లో 9.14 శాతం, అదానీ టోటల్ గ్యాస్‌లో 5.96 శాతం వాటా ఉంది. అదానీ గ్రూప్‌లో దాదాపు 1 శాతం పెట్టుబడి పెట్టినట్లు ఎల్ఐసీ తెలిపింది.

## ఏకకాలంలో రెండుచోట్ల నుంచి పోటీచేయొచ్చు: సుప్రీం

న్యూఢిల్లీ: అభ్యర్థులు ఏకకాలంలో రెండు నియోజకవర్గాల నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించే ఎన్నికల చట్టంలోని నిబంధనను పక్కన పెట్టేందుకు సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది."ఇది విధానపరమైన అంశం. రాజకీయ ప్రజాస్వామ్యానికి సంబంధించిన సమస్య. ఇది పార్లమెంటు తీసుకోవలసిన నిర్ణయ"మని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

## పాక్ డ్రోన్ కూల్చివేత

అమృత్‌సర్: పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారత్‌లోకి ప్రవేశిస్తున్న పాకిస్థానీ డ్రోన్‌ను సరిహద్దు భద్రతాదళం కూల్చేసింది. ఇందులో మాదక ద్రవ్యాలు న్నాయని సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మానవ రహిత వైమానిక వాహనం రాష్ట్రంలోని అమృత్‌సర్ సెక్టార్‌లోని సరిహద్దు పోస్ట్ రియర్ కక్కర్ సమీపంలో తెల్లవారుజామున 2:30 గంటలకు ఈ ఘటన జరిగింది. భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దులోని సరిహద్దు కంచె, జీరో లైన్ మధ్య శుక్రవారం ఉదయం డ్రోన్ స్వాధీనం చేసుకుంది.

## జల్లికట్టు కోసం ఆందోళన

### 15 మంది పోలీసులకు గాయాలు

హోసూర్: జల్లికట్లు క్రీడకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై నిరసన కారణంగా 10 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వడంతో కనీసం 15 మంది పోలీసులు గాయపడ్డారు.

కృష్ణగిరి జిల్లాలో జల్లికట్టు ఎద్దులను మచ్చిక చేసుకునే కార్యక్రమానికి అనుమతి నిరాకరించడంతో వందలాది మంది గ్రామస్తులు చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిని దిగ్బంధించారు. పోలీసులతో ఘర్షణకు దిగడంతో ఆందోళనకారులు రాళ్లు రువ్వడం కనిపించింది. కనీసం 15 మంది పోలీసులు గాయపడినట్లు సమాచారం. కృష్ణగిరి జిల్లా హోసూరు సమీపంలోని కామంతొట్టి ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. శుక్రవారం తెల్లవారుజామున ప్రజలు వీధుల్లోకి వచ్చి మధ్యాహ్నం వరకు తమ నిరసనను కొనసాగించినట్లు సమాచారం. పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారని, కొంతమంది నిరసనకారులపై లాఠీ ఛార్జి చేయవలసి వచ్చిందని ఆరోపించారు. బుల్ ఛేజింగ్ క్రీడకు జిల్లా అధికారులు మొదట అనుమతించి తరువాత నిరాకరించారని, దీంతో ఆగ్రహించిన ప్రజలు జాతీయ రహదారిని దిగ్బంధించి నిరసనకు దిగారు. ఆ తర్వాత నిరసన హింసాత్మకంగా మారడంతో పోలీసులు గుంపుపై బలవంతంగా ప్రయోగించారు.

## ఎయిర్ ఇండియా విమానంలో ఇంజన్ వైఫల్యం



న్యూఢిల్లీ: కాలికట్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం శుక్రవారం తెల్లవారుజామున అబుదాబి విమానాశ్రయానికి తిరిగి వచ్చింది. ప్రాథమిక నివేదిక ప్రకారం,ఇంజన్‌లో మంటలు సంభవించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) సీనియర్ అధికారి తెలిపారు. బోయింగ్ 737-800 విమానంలో 184 మంది ప్రయాణికులు ఉన్నారని, అందరూ సురక్షితంగా ఉన్నారని ఎయిర్‌లైన్ ప్రతినిధి తెలిపారు. అబుదాబి నుంచి కాలికట్ కు వీటీ-ఏవైసీ ఆపరేటింగ్ ఫ్లైట్ ఐఎక్స్ 348 ఎక్కే సమయంలో 1,000 అడుగుల ఎత్తులో నెం.1 ఇంజన్ ఫ్లేమ్ అవుట్ కారణంగా ఎయిర్ టర్న్‌బ్యాక్‌లో చిక్కుకుంది. విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో ఒక ఇంజన్‌లో సాంకేతిక లోపం ఏర్పడిందని అధికార ప్రతినిధి తెలిపారు.

## యూనిఫాం 'కోడ్'పై నిర్ణయం తీసుకోలేదు : రాజ్యసభలో మంత్రి



న్యూఢిల్లీ: దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలుపై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు రాజ్యసభకు తెలిపారు. "యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) బిల్లును ఆమోదించడానికి ప్రభుత్వానికి ఏదైనా ప్రణాళిక ఉందా" అనే ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. "లా కమిషన్ నుంచి అందిన సమాచారం ప్రకారం, యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)కి సంబంధించిన అంశాన్ని 22వ లా కమిషన్ పరిశీలన కోసం తీసుకోవచ్చు. కాబట్టి, యూనిఫాం సివిల్ కోడ్ అమలుపై ప్రస్తుతానికి ఎటువంటి నిర్ణయం తీసుకోలే"దని ఆయన చెప్పారు. యూసీసీకి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి, దానిపై సిఫార్సులు చేయాలని 21వ లా కమిషన్‌ను ప్రభుత్వం అభ్యర్థించిందని ఆయన స్పందించారు. అయితే, 21వ లా కమిషన్ పదవీకాలం 2018 ఆగస్టు 31తో ముగిసిందని న్యాయ మంత్రి తెలియజేశారు. "న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో ప్రభుత్వం తన ప్రతినిధిని నియమించే దిశగా అడుగులు వేస్తోందా, న్యాయమూర్తుల నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వంటి స్వతంత్ర నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందా?" అనే ప్రశ్నలపై 2023 జనవరి 6న భారత సుప్రీంకోర్టుకు పంపిన కమ్యూనికేషన్‌లో, వివిధ న్యాయపరమైన ప్రకటనల దృష్ట్యా ఎంఓపీని ఖరారు చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం నొక్కిచెప్పిందని, అంతర్ వ్యక్తంగా శోధన-కమ్- సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి మూల్యాంకన కమిటీ, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు భారత ప్రభుత్వంచే నామినేట్ చేయబడిన ప్రతినిధిని కలిగి ఉండాలని చెప్పామని ఆయన తెలిపారు. హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకం కోసం, కమిటీలో భారత ప్రభుత్వం నామినేట్ చేసిన ప్రతినిధి, ముఖ్యమంత్రి(లు)చే నామినేట్ చేసిన హైకోర్టు అధికార పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ(ల) ప్రతినిధి ఉండాలని సూచించినట్లు ఆయన చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మిగతా వారు మార్పు గురించి మాటలతో సరిపెడతారు.. కానీ నేను దాన్ని ఆచరణలో పెట్టి చూపిస్తాను. ద్రవ్యోల్బణ కట్టడి, ఆర్థికరంగం వృద్ధి, రుణ భారం తగ్గింపు, జాతీయ ఆరోగ్య సేవల నిరీక్షణ జాబితాను తగ్గించడం ఉంటాయి. - రుషిసునాక్, బ్రిటన్ అధ్యక్షుడు

# పీఓకేలో ప్రకంపనలు

## పాక్ వ్యతిరేక ఆందోళనలు



రోమ్: గిల్గిత్ బాల్టిస్థాన్ సహా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాల్లో ఇస్లామాబాద్ దుష్పరిపాలన స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పాకిస్థాన్ ఆర్థిక మాంద్యం కూడా ఈ ప్రాంత జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఆర్థిక మాంద్యం ప్రభావం నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాల ఖర్చులు విపరీతంగా పెరిగాయి. నిత్యావసర సరుకుల కోసం వీధుల్లోకి వచ్చిన ఈ ప్రాంత ప్రజలకు ధాన్యం కొరత తీవ్రంగా మారింది. గిల్గిట్ బాల్టిస్థాన్‌లో ఈ చలికాలంలో సున్నా-సున్నా ఉష్ణోగ్రతలను ధైర్యంగా ఎదుర్కొన్న ప్రజలు గోధుమలు వంటి ప్రధాన ఆహార పదార్థాల లభ్యత లేకపోవడంపై రాత్రింబవళ్లు నిరసనలు వ్యక్తంచేస్తున్నారు. ఆకలిదప్పులతో ప్రజల ఇక్కట్లు చెప్పనలవిగాకుండా ఉంది. పిల్లలు, మహిళలు ఎక్కువగా బాధపడుతున్నారని వార్తలు అందుతున్నాయి. పాకిస్థాన్ ప్రధాని నేతృత్వంలోని ఆక్రమిత కశ్మీర్‌లో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోంది. చిన్నచిన్న సమస్యల విషయంలో కూడా ఎక్కడో ఉన్న ఇస్లామాబాద్ పాలకులపై ఆధారపడడం కశ్మీర్ ఆక్రమిత ప్రాంత (పీఓకే) ప్రజల్లో అసంతృప్తికి కారణంగా చెప్పుకోవచ్చు.

చట్టవిరుద్ధమైన ఆక్రమణపై పాకిస్థాన్ వ్యవహరించడంలో ద్వంద్వత్వం పీఓకే కోసం రూపొందించిన రాజ్యాంగంలో ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 257 ఇలా చెబుతోంది, "జమ్మూ కశ్మీర్ రాష్ట్ర ప్రజలు పాకిస్థాన్‌లో చేరాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆ రాష్ట్ర ప్రజల కోరికలకు అనుగుణంగా పాకిస్థాన్, రాష్ట్రం మధ్య సంబంధాలు నిర్ణయమవుతాయి". కానీ, పాకిస్థాన్ రాజకీయాలనుగానీ, భావజాలాన్నిగానీ ధిక్కరిస్తూ వ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉండేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పీఓకే కోసం నిర్దేశించిన రాజ్యాంగంలో ఉంది. అంటే అసెంబ్లీ సభ్యులను కూడా అనర్హులుగా ప్రకటించే వీలుంది. పాకిస్థాన్‌కు సంబంధించి ఏ విధమైన అసమ్మతి స్వరాన్ని వినిపించకుండా చేయడంలో ఈ నిబంధన ఏకపక్షంగా ఉపయోగించారనే భావన ప్రజల్లో అసంతృప్తికి కారణంగా నిలుస్తోంది. భూభాగంలో స్థానిక ప్రభుత్వం పని అవకాశంగానీ, శక్తిగానీ లేకుండా అనధికార పాలనకు తెరతీసినట్లయింది. ఇది ప్రజల్లో సామాజిక విభజనలు, లేమిని పెంచింది. స్థానిక ప్రభుత్వ ఎన్నికలు చివరిసారిగా 1991లో జరిగాయి. ప్రజల డిమాండ్లకు అనుగుణంగా తరువాత వచ్చిన ప్రభుత్వాలు స్థానిక ప్రభుత్వ ఎన్నికలను నిర్వహిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఎన్నికలు జరగలేదు. 31 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల ఎన్నికలు జరిగాయి.

ఏదేమైనప్పటికీ, రాజకీయ అవకతవకల ద్వారా పీఓకేలో ఎన్నికైన ప్రభుత్వ అధిపతిని తొలగించడం సర్వసాధారణంగా మారిందనే ప్రచారం ఉంది. రాజ్యాంగానికి 15వ సవరణను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజల గుర్తింపును మరింత బలహీనపరచాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించిన తర్వాత ఇటీవల మొత్తం పీఓకేలో అల్లర్లకు కారణమైంది. గత 75 ఏళ్లుగా ఈ ప్రాంత రాజ్యాంగ హోదాను నిర్ణయించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం చేస్తున్న 24వ ప్రయత్నం ఇది.

## పశ్చిమ అమెరికాలో చైనా స్పై బెలూన్



వాషింగ్టన్: రెండు రోజులుగా అమెరికా గగనతలంలో కనిపించిన అనుమానిత చైనీస్ నిఘా బెలూన్‌ను ప్రస్తుతం అమెరికా ట్రాక్ చేస్తోంది, అయితే భూమిపై ఉన్న ప్రజలకు హాని కలిగించే ప్రమాదాల కారణంగా పెంటగాన్ దానిని కాల్చకూడదని నిర్ణయించుకుంది. రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతల సమయంలో ఈ నిఘా స్పై బెలూన్ అంశం అమెరికా-చైనా సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. ఒక నాట్లాడుతూ, %ఖ.ా%.కు "చాలా అధిక విశ్వాసం" ఉంది, ఇది చైనీస్ ఎత్తైన బెలూన్ అని తాము విశ్వసిస్తున్నామని పెంటగాన్ సీనియర్ రక్షణ అధికారి విలేకరులతో చెప్పారు. బెలూన్‌ను గుర్తించిన ప్రదేశాల్లో మోంటానా ఉందని ఆయన చెప్పారు.

## నలుగురు భారతీయ అమెరికన్లకు కీలక పదవులు



వాషింగ్టన్: నలుగురు ప్రముఖ భారతీయ-అమెరికన్ చట్టసభ సభ్యులు ప్రమీలా జయపాల్, అమీ బెరా, రాజా కృష్ణమూర్తి రో ఖన్నా మూడు కీలక హౌస్ ప్యానెల్స్‌లో సభ్యులుగా నియమితులయ్యారు, ఇది అమెరికా రాజకీయాల్లో పెరుగుతున్న భారత సంతతి ప్రభావాన్ని ప్రతిబింబింబిస్తోంది. కాంగ్రెస్ మహిళ జయపాల్ ఇమ్మిగ్రేషన్‌పై శక్తిమంతమైన హౌస్ జ్యుడిషియరీ కమిటీ ప్యానెల్‌లో ర్యాంకింగ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. సబ్‌కమిటీకి నాయకత్వ పాత్రలో పనిచేసిన మొదటి వలసదారుగా ఆమె పేరు పొందారు. జయపాల్ (57) వాషింగ్టన్ స్టేట్ 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ ఇంటెగ్రిటీ, సెక్యూరిటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై సబ్‌కమిటీలో పని చేయడానికి కాంగ్రెస్ మహిళ జో లోఫ్‌గ్రెన్ తర్వాత విజయం సాధించారు. 57 ఏళ్ల బెరా, ఇంటెలిజెన్స్ సంబంధిత విషయాలను నిర్వహించే శక్తిమంతమైన హౌస్ కమిటీలో సభ్యునిగా నియమితులయ్యారు.

## అదానీ గ్రూప్ నుంచి వైదొలగిన బ్రిటిష్ మాజీ పీఎం సోదరుడు

లండన్: భారత్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ సంస్థ ఇప్పుడు విదేశాల్లో కూడా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆదానీ గ్రూప్ సంస్థలకు చెందిన డైరెక్టర్ పదవికి బ్రిటిష్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ సోదరుడు లార్డ్ జో జాన్సన్ రాజీనామా చేశారు. 2010-2019 మధ్య పార్లమెంటు సభ్యుడుగా ఉన్న ఆయన వరుసగా ముగ్గురు ప్రధానుల వద్ద మంత్రిగా పనిచేశారు. వివాదాస్పదంగా మారిన అదానీ గ్రూప్‌తో సంబంధాలున్న లండన్‌కు చెందిన ఒక సంస్థ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. స్టాక్ ధరల తారుమారు, అకౌంటింగ్ మోసాలకు పాల్పడిందని ఆరోపణలతో వివాదాస్పదమై 20 వేల కోట్ల షేర్ విక్రయాలు ఉపసంహరించుకున్న పది సంస్థల్లో లార్డ్ జాన్సన్ డైరెక్టర్‌గా ఉన్న సంస్థ కూడా ఉంది.

## జైల్లో ఉన్న ఇరాన్ చిత్ర నిర్మాత నిరాహారదీక్ష

పారిస్: గత ఆరు నెలలుగా జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రఖ్యాత ఇరాన్ చిత్రనిర్మాత జాఫర్ పనాహి తన నిర్బంధానికి నిరసనగా నిరాహార దీక్ష ప్రారంభించినట్లు ఆయన భార్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐరోపాలోని అన్ని ప్రధాన చలన చిత్రోత్సవాల్లో బహుమతులు పనాహి గెలుచుకున్నారు. కాగా ఇరాన్‌లో ప్రభుత్వ నిరసనలు ప్రారంభం కావడానికి ముందే ఆయన అరెస్టయ్యారు. ఇరాన్‌లో నిరసనలు సెప్టెంబరులో ప్రారంభం కాగా ఆయన్ని జూలైలోనే పాలకులు అరెస్టుచేశారు.

## ఇమ్రాన్ హత్యకు కుట్ర ఆరోపణలపై మాజీ మంత్రి అరెస్టు



ఇస్లామాబాద్: మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను హతమార్చేందుకు మాజీ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ కుట్ర పన్నారని ఆరోపించినందుకు మాజీ అంతర్గత మంత్రి షేక్ రషీద్ అహ్మద్‌ను పాకిస్థాన్ పోలీసులు గురువారం ఆయన ఇంటి నుంచి అరెస్టు చేశారు. ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ మిత్రుడు, అహ్మద్ అవామీ ముస్లిం లీగ్ (ఏఎంఎల్) చీఫ్‌గా రషీద్ ఉన్నారు. ఇస్లామాబాద్‌లోని ఓ ప్రైవేట్ హౌసింగ్ సొసైటీలోని తన ఇంటి ఆయన్ని అరెస్టు చేసినట్లు రషీద్ మేనల్లుడు షేక్ రషీద్ షఫీక్ తెలిపారు.

## పాక్‌లో బస్సు-ట్రక్కు ఢీ: 17 మంది మృతి

పెషావర్: వాయువ్య పాకిస్థాన్‌లోని సొరంగం సమీపంలో గురువారం రాత్రి ప్రయాణికుల బస్సును వేగంగా వస్తున్న ట్రక్కు ట్రైలర్ ఢీకొన్న ప్రమాదంలో కనీసం 17 మంది మరణించారు. మృతుల్లో మహిళలు, పిల్లలున్నారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కోహాట్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారి తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పురుగుల మందులు చల్లిన తర్వాత ఆరోగ్యంలో ఏదైనా తేడా అనిపిస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లడం మంచిది. ఖాళీ డబ్బాలను భూమిలో పాతిపెట్టాలి. పురుగుల మందులు చల్లిన తర్వాత స్నానం చేయాలి. దుస్తులను ఉతికించాలి.



# ఒక ఐడియా ఆయన పంటను కాపాడింది!



ఒక ఐడియా మన జీవితాన్నా మార్చేస్తుందో లేదో తెలియదు కానీ ఈ రైతు ఐడియా మాత్రం అడవి పందుల నుంచి ఆయన పంటను కాపాడుతుంది. రైతులు పందుల నుంచి పంటను కాపాడేందుకు కరెంటు తీగలను ఏర్పాటు చేస్తారు. ఏమరపాటున విద్యుత్ తీగలను తాకి ప్రాణాలను కోల్పోతున్నారు. రైతులకు ప్రమాదం లేకుండా పంటను రక్షించుకోవడానికి పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన కుందారం శ్రీనివాస్ అనే రైతు ఒక సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టాడు. తన పొలంలో మరొక పంటను సాగు చేసి మంచి ఫలితాలను పొందుతున్నాడు. వేరుశనగ పంట కంటే ప్రొద్దుతిరుగుడు పంట అధిక ఘాటును కలిగి ఉంటుంది. ఈ ఘాటుకు పందులు పొలంలోకి ప్రవేశించవు. అదేవిధంగా ప్రొద్దుతిరుగుడు చెట్లు కొద్దిగా ముళ్ళు కలిగి ఉండటం వల్ల పందులు పొలంలోకి ప్రవేశించలేవని రైతు శ్రీనివాస్ తెలిపాడు.



తెలుసుకుందాం..

## పచ్చిరొట్టతో భూసారం పెంచేద్దాం

సేంద్రియ విధానంతో పోల్చుకుంటే రసాయనాలతో సాగు చేస్తున్న రైతులు ఎక్కువ ఉన్నారు. ఈ క్రమంలోనే ఎక్కువ శాతం రైతులు జరిగే పరిణామాలను ఆలోచించకుండా, జరుగుతున్న కాలుష్యాన్ని గుర్తించకుండా ఈ విధానంలో సాగుచేస్తున్నారు. వారికి తెలియకుండానే రసాయనాలతో తమ భూసారాన్ని తగ్గించుకుంటున్నారు. మరి తగ్గిన భూమి సారం పెరగాలంటే ఎలా? మీరే స్వయంగా భూసారాన్ని పెంచుకోవచ్చు. ప్రతి పంట ముందు పశుపేడ చల్లుకుంటే తక్కువ వ్యవధిలోనే సారం పెరగుతుంది. ముఖ్యంగా పచ్చిరొట్ట ఎరువులతో కూడా సులభంగా భూసారం పెంచుకోవచ్చు. పచ్చిరొట్టతో భూసారం పెరగడం మాత్రమే కాకుండా, మీకు ఎంతోకొంత ఆదాయం వస్తుంది. జీలుగుసాగు చేసి భూసారాన్ని సులభంగా పెంచుకోవచ్చు. అంతే కాకుండా జనుము, జీలుగ, పిల్లిపెసర, వెంపలిని భూమిలో దున్నడం ద్వారా కూడా భూసారం త్వరగా పెరుగుతుంది.

నేటిమాట

## అరటిలో నులి పురుగు, పేనుబంక నివారణ చర్యలు!

అరటిని నాటే సమయలో కార్బోఫ్యూరాన్ 3G లేదా ఫోరేట్ 10G ఏ10 గ్రా/ వాడాలి. లేదా 250-400 గ్రాముల వేపపిండిని వేయాలి. పేనుబంక ద్వారా అనేక వైరస్‌లు తోటని నాశనం చేస్తాయి. బంచీ టాప్ వైరస్‌కి వాహకంగా ఉంటుంది. ఇవి రసాన్ని పీల్చి, మొక్కల నాశనానికి కారణం అవుతాయి. అధిక తేమ శాతం వీటి తాకిడికి అనుకూలంగా ఉంటుంది. పేనుబంక ఎక్కువగా ఆకుల దిగువ బాగాన ఉంటాయి. 10-15 రోజుల వ్యవధిలో మోనోక్రోటోఫాస్ (0.05%) లేదా మలాథియాన్ (0.1%) పిచికారీ చేయడం వలన పేనుబంకని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ఇది పునరావృతం కాకుండా నిరోధించడానికి ఫోరేట్ ఏ 1.0 కిలో/హెక్టారు మొక్కలపై కాకుండా నేలలో వేసుకోవాలి.



పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| | | బంగాళాదుంప | 30 |
| ఉల్లిపాయలు | 23 | క్యాబేజీ | 15 |
| టమోటా | 14 | అల్లం | 82 |
| పచ్చిమిరపకాయలు | 20 | వంకాయలు | 14 |
| బీట్‌రూట్ | 24 | దోసకాయ | 30 |
| క్యారెట్ | 25 | వెల్లుల్లి | 102 |

## మేడపై మల్లెపూల సాగుతో వేలల్లో సంపాదిస్తున్న మహిళ!

చాలా మంది మిద్దె తోటల పెంపకం (టెర్రస్ గార్డెనింగ్)లో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మంగళూరుకు చెందిన న్యాయవాది కిరణా దేవాడిగ తన ఇంటి టెర్రస్‌పై కుండీల్లో సువాసనలు వెదజల్లే మల్లె పూలమొక్కలు పెంచుతూ లక్షల ఆదాయాన్ని పొందడమే కాకుండా, నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కిరాణా మాట్లాడుతు వ్యవసాయం చేయాలనే కోరిక చిన్నప్పట్నుంచి ఉండేదని. ఆన్‌లైన్లో మల్లె సాగు విధానం తెలుసుకున్నానని తెలిపింది. నర్సరీ నుంచి తెచ్చుకున్న మల్లె మొక్కలు నాటేందుకు మూడు రోజుల సమయం పట్టిందని. మొక్కలు నాటి మూడు నెలల తర్వాత నుంచి పూలు పూయడం మొదలు పెట్టాయని అన్నారు. ఈ మొత్తం పనికి దాదాపు 12 వేల రూపాయలు ఖర్చు అయ్యింది. ఇప్పటివరకు పూలు అమ్మడం ద్వారా 85,000 రూపాయలు సంపాదించినట్లుగా తెలియజేసింది.



చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రముఖ సినీ దర్శకులు, కళా తపస్వి కె. విశ్వనాథ్ గారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. కళాఖండాలుగా నిలిచిన అనేక చిత్రాలను అందించిన విశ్వనాథ్ గారి మృతి తీవ్రంగా కలచివేసింది. ఆయన మృతి సినీ ప్రపంచానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను.

- చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ అధ్యక్షులు

# కళాతపస్వి అస్తమయం

## శంకరాభరణం రిలీజ్ తేదీనే చివరి శ్వాస

- తెలుగు సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన విశ్వనాథ్
- వెండితెరపై దృశ్యకావ్యాలు సృష్టించిన దర్శక దిగ్గజం
- కథా కథనాలే హీరోహీరోయిన్లు..నటుడిగానూ పలు పాత్రలు
- ఫాల్కే, రఘుపతి వెంకయ్య, పద్మశ్రీ పురస్కారాలు
- ప్రముఖుల సంతాపం






శోక సంద్రంలో భారతీయ చిత్రపరిశ్రమ

కాశీనాథుని విశ్వనాథ్ ఆయన అసలు పేరు కళాతపస్వి మారుపేరు. గ్లామర్ దుమారంలో కొట్టుకుపోతున్న తెలుగు సినిమాకు ఆయన సరికొత్త గ్రామరు నేర్పారు. సంగీతనాట్యాలకు పట్టం కట్టారు. తెలుగుదనాన్ని సమున్నతంగా నిలబెట్టారు. ఆయన సినిమాల్లో కథాకథనాలే హీరో హీరోయిన్లు. ఆయన తిప్పిన మలుపుతో తెలుగు సినిమా గుండెల్లో నాదం ఝుమ్మంటే, పాదం పై అంది. సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సాగరసంగమం, స్వర్ణకమలం.. ఇలా ఒక్కో సినిమా తెలుగు సినిమా కీర్తిని దశదిశలా చాటింది. ప్రాంతీయంగా మొదలైన ఖ్యాతి జాతీయ, అంతర్జాతీయ ఎల్లలు దాటింది. తెలుగు సినిమాను ఆస్కార్ అంచుల దాకా తీసుకువెళ్లిన ఘనకీర్తి ఆయన సొంతం. మెండైన సినిమాలు తీశారు. నిండైన జీవితాన్ని చూశారు. కళాఖండాలకు చిరునామాగా మారిన కే విశ్వనాథ్ కానరాని లోకాలకు తరలిపోయారు. వెండితెర వెలవెల పోయింది. ప్రేక్షకలోకం 'దొరకునా.. ఇటువంటి దర్శకుడ'ని శోకసంద్రంలో మునిగింది.

### మన ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు

కళాతపస్విగా పేరు గాంచిన ఆయన తెలుగు సినిమా స్థాయిని పెంచి, మన ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా

- వెంకయ్య నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి

### భారత చలన చిత్ర పరిశ్రమలో విరబూసిన స్వర్ణకమలం

రత చలన చిత్ర పరిశ్రమలో విరబూసిన స్వర్ణకమలం కె.విశ్వనాథ్. 'విశ్వనాథ్ దర్శకత్వంలో నేను రెండు సినిమాల్లో నటించా. నేనంటే ఆయనకు ఎంతో అభిమానం. నెలరోజుల కిందటే కలిశా. పుట్టిన ప్రతి వాడూ చనిపోక తప్పదు. కానీ, అద్భుతమైన మరణాన్ని పొందిన కె.విశ్వనాథ్ కళ బతికున్నంత కాలం, కళాకారులు బతికున్నంత కాలం మనతోనే ఉంటారు. భారత చలన చిత్ర పరిశ్రమలో విరబూసిన స్వర్ణకమలం ఆయన'

- బ్రహ్మానందం

### కె.విశ్వనాథ్ చివరి క్షణాల్లో ఏం జరిగిందంటే!

కె.విశ్వనాథ్ మరణం అందరినీ కలిచివేస్తోంది. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తన చివరి క్షణాల వరకూ కళామతల్లి సేవలోనే గడిపారు. చనిపోయే ముందు ఓ పాట రాయడానికి కూర్చున్న ఆయన కాసేపటికి దాన్ని రాయలేక కుమారుడి చేతికందించి పాట పూర్తి చేయమన్నారు. ఆయన పాట రాస్తుండగానే విశ్వనాథ్ కుప్పకూలిపోయారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను అపోలో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.

టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు కళాతపస్వి కే విశ్వనాథ్ గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ విశ్వనాథ్ తుదిశ్వాస విడిచారు.

## సంప్రదాయాలకు పెద్దపీట



ఐదు దశాబ్దాల సినీ ప్రయాణంలో యాభైకి పైగా సినిమాలకు దర్శకత్వం వహించారు కె. విశ్వనాథ్. సంగీతం, సాహిత్యం, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఆయన రూపొందించిన ప్రతి సినిమా తెలుగు ప్రేక్షకుల మన్ననల్ని అందుకున్నది. దాదాసాహెబ్‌ఫాల్కే, పద్మశ్రీతో పాటు ఎన్నో గొప్ప పురస్కారాలను విశ్వనాథ్ అందుకున్నారు. 1930 ఫిబ్రవరి 19న బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలలోని పెద పులివర్రు గ్రామంలో విశ్వనాథ్ జన్మించాడు. 1949లో డిగ్రీ పూర్తి చేసిన విశ్వనాథ్ మేనమామ ప్రోద్భలంతో వాహినీ స్టూడియోలో సౌండ్ రికార్డిస్ట్‌గా జీవితాన్ని మొదలుపెట్టారు. ఆ తర్వాత ఆత్మ గౌరవం సినిమాతో దర్శకుడిగా మారిన విశ్వనాథ్ తొలి సినిమాతోనే నంది అవార్డు అందుకున్నారు. ఆత్మ గౌరవం విజయంతో దర్శకుడిగా వెనుదిరిగి చూసుకోలేదు.

## ఆస్కార్ లిస్ట్‌కి పంపిన తెలుగు సినిమా ఆయనదే

కె.విశ్వనాథ్ 1985లో దర్శకత్వం వహించిన అద్భుతాల్లో స్వాతిముత్యం ఒకటి. కమల్ హాసన్, రాధికా కలిసి నటించిన ఈ సినిమా భారీ విజయం సాధించి ఎన్నో అవార్డులని అందుకుంది. ఈ సినిమా భారత్ తరపున 59వ అకాడమీ అవార్డులకు బెస్ట్ ఫారిన్ ఫిలిం కేటగిరిలో పంపించారు. ఇలా ఆస్కార్‌కి అధికారికంగా వెళ్లిన ఏకైక తెలుగు సినిమా స్వాతిముత్యం. ఇప్పుడు అందరూ ఆర్ఆర్ఆర్‌తో ఆస్కార్ కళలు కంటున్నారు కానీ కె.విశ్వనాథ్ అప్పుడే ఆస్కార్ కలలు కనేలా చేశారు.

### కళాతపస్వికి దక్కిన అవార్డులు ఇవే!

సినిమా రంగంలో కళాతపస్వి కె.విశ్వనాథ్ విశేష కృషి చేశారు. ఆయన చేసిన కృషికి 2016లో సినిరంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారం, పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. దీంతోపాటు అనేక జాతీయ పురస్కారాలు, నంది అవార్డులు ఆయనకు దక్కాయి.



### విషాదకరమైన రోజు

ఇది అత్యంత విషాదకరమైన రోజు అని చిరంజీవి అన్నారు. పితృసమానులు కళాతపస్వి కె విశ్వనాథ్ ఇక లేరు అనే వార్త నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన గొప్పతనం గురించి చెప్పడానికి మాటలు చాలవు. పండితులను, పామరులను ఒకేలా మురిపించే ఆయన సినిమాల శైలి విశిష్టమైనది. - చిరంజీవి

### తెలుగు సినిమాకు గర్వకారణం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరీ ముఖ్యంగా మన తెలుగుదనాన్ని అణువణువున ప్రతిబింబించేలా ఆయన తీసిన అత్యద్భుత చిత్రాలు తెలుగు సినిమాకే గర్వకారణం. తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసి తెలుగు చలన చిత్ర పరిశ్రమకే వన్నె తెచ్చి ప్రతి తెలుగు వాడు గర్వించేలా చేసిన దిగ్గజ దర్శకుడి మరణం తీవ్ర విచారానికి గురిచేసింది. - బాలకృష్ణ

### ఆజన్మాంతం రుణపడి ఉంటాం

ప్రపంచంలో ఎవ్వరైనా మీ తెలుగు సినిమా గొప్పదనం ఏంటి అని అడిగితే మాకు కె విశ్వనాథ్ గారు ఉన్నారు అని రొమ్ము విరిచి గర్వంగా చెప్పుకుంటాం. సినిమా గ్రామర్‌లో మీరు నేర్పిన పాత్రలకు ఆజన్మాంతం రుణపడి ఉంటాం.

- రాజమౌళి

### ఆయన లేని లోటు తీరనిది

తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన వారిలో విశ్వనాథ్‌గారిది ఉన్నతమైన స్థానం. శంకరాభరణం, సాగర సంగమం లాంటి ఎన్నో అపురూపమైన చిత్రాలను అందించారు. ఆయన లేని లోటు ఎన్నటికీ తీరనిది. - ఎన్టీఆర్

చైతన్యరథం



LISTEN WATCH

అనేక చిత్రాలను అందించిన విశ్వనాథ్ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఆయన మృతి సినీ ప్రపంచానికి తీరని లోటని, విశ్వనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

– కాసాని జ్ఞానేశ్వర్, టీటీడీపీ అధ్యక్షుడు



## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవణికి హాజరైన రావుల

కానాయపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా హాజరైన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి రావుల వరలక్ష్మి దంపతులు హాజరై స్వామివారి కల్యాణోత్సవంలోపాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానాయపల్లి సర్పంచ్ రావుల సుదర్శన్ రెడ్డి, రావుల రవీంద్రనాథ్ రెడ్డి, విశ్వేశ్వర్, కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, చంద్రశేఖర్, బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## జ్ఞానేశ్వర్‌కు పలువురు నేతల పరామర్శ

తల్లిని కోల్పోయిన టీటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను గురువారం బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, శంభిపూర్ రాజు పరామర్శించారు. బాచుపల్లిలోని ఆయన స్వగృహంలో దివంగత కాసాని కౌసల్య చిత్రపటం ముందు పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్‌తో పాటు ఇతర జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీలు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి, శంభిపూర్ రాజు వెంట నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు కాసాని కౌసల్య కు నివాళులర్పించారు.



అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర ఆధ్వర్యంలో ధర్నా జరిగింది

### తెలుగు సినీ పరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయిందని

– తెలంగాణ టిడిపి నేతల సంతాపం

కళాతపస్వి కె విశ్వనాథ్ మృతితో తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయిందని, ఆయన మృతి తెలుగు సినీ పరిశ్రమకే తీరని లోటుగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. భావితరాలకు మన సంగీత, సాహిత్య సంస్కృతుల గొప్పదనాన్ని తెలియజెప్పేలా తన సినిమాల్లో వాటికి పెద్దపీట వేశారని కొనియాడారు.

### కళాతపస్వి కె విశ్వనాథ్ అస్తమయం

తెలుగు సినిమా సంగీతాన్ని ఖండాంతర యానం చేయించిన ఒక యోధుడు అది శంకరాభరణం. ఆయన రూపొందించిన ప్రతి ఒక్క దృశ్య కావ్యం ఒక్కొక్క ఆణిముత్యం. సంగీతం ప్రధానం, సహజత్వం నేపథ్యం, స్వాతిముత్యం, సిరివెన్నెల,శృతిలయలు, స్వయంకృషి, ఆపద్బాంధవుడు, శుభసంకల్పం, స్వర్ణకమలం, సిరిసిరిమువ్వ, శుభలేఖ, సాగర సంగమం, సూత్రధారులు ఆయన రూపొందించిన అజరామర చిత్రాలు మరెన్నో. సినిమాను అత్యంత ప్రేమించి అంతకుమించి, అత్యంత ప్రేమతో రూపొందించిన కళామతల్లి ముద్దుబిడ్డ కళాతపస్వి గారి అస్తమయం సాహితీ సంగీత ప్రియులకు తీరని లోటు, ఆయనకు నివాళులు అర్పిస్తూ ఓంశాంతి.



కళాతపస్వికి టీటీడీపీ నేతల నివాళి. ఆయన మృతి సినిమా రంగానికి తీరని లోటు. విశ్వనాథ్ భౌతికకాయానికి నివాళు లర్పించిన టీటీడీపీ నేతలు జ్యోత్స్న, షేక్ ఆరీఫ్. కళాతపస్వి కే. విశ్వనాథ్ మృతి పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ సంతాపం



ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఆపార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న, రాష్ట్ర నాయకులు షేక్ ఆరీఫ్ దివంగత దర్శకుడు విశ్వానాథ్ పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

# ఎపి సీఎంపై కోర్టు ధిక్కార చర్యలు చేపట్టాలి

### భారత ప్రధాన న్యాయమూర్తికి న్యాయవాది లక్ష్మీనారాయణ అభ్యర్థన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై సూమోతాగా కోర్టు ధిక్కారణ చర్యలను ప్రారంభించాలని ప్రముఖ న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ భారత ప్రధాన న్యాయమూర్తిని అభ్యర్థించరు. ఈమేరకు శు క్రవారం నాడు లక్ష్మీనారాయణ, భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. " రానున్న రోజుల్లో మన రాజధాని కాబోతున్న విశాఖపట్టణానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. రాఓయే నెలల్లో నేనూ విశాఖపట్నంకు మారబోతున్నాను. " అని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన అన్నీ వార్తా, ప్రసార సాధనాలలో వచ్చిందని లక్ష్మీనారాయణ ఆ లేఖలో పేర్కొన్నారు.

డి న్యాస్థాన ధిక్కార చట్టం, 1971 లోని సెక్షన్ 2 (సి) ని ఈప్రంగా ఉల్లంఘించతమేనని, సుప్రీం అధికారాన్ని అణగదొక్కినట్టుగా స్పష్టమయిందని ఆ లేఖలో చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం జరుపుతున్న విచారణలో జోక్యం చేసుకోవటమే నని ఆయనన్నారు. ఆంధ్రప్రదేశ్ హై కోర్టు 2020 మార్చి 3వ తేదీన, రిట్ పిటీషన్ నంబరు 13203తో పాటు మరో 60 మంది దాఖలుచేసిన రిట్ పిటీషన్లపై విచారణలో స్పష్టమైన తీర్పుయిచ్చిందని తెలిపారు.

" రాజధానిని మార్చడానికి లేదా రాజధాని నగరాన్ని విభజించడానికి లేదా త్రైమాసికంగా విభజించడానికి ఎటువంటి తీర్మానం , చట్టాన్ని ఆమోదించడానికి శాసనసభకు ఎటువంటి శాసన సామర్థ్యం లేదు" అని తీర్పునిచ్చినట్టు చెప్పారు. ఆ తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీల్ చేసుకున్నట్టు తెలిపారు.

2023 జనవరి 31 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాజధానికి సమబ్ధంచిన కేసు విచారణకు సుప్రీం కోర్టు లో లిస్ట్ అయిందని అన్నారు. ఆ కేసులో ముఖ్యమంత్రి ప్రతివాదిగా వున్నారని చెప్పారు.

నేరపూరిత ధిక్కారం అంటే ఏదైనా విషయం లేదా ఏదైనా ఇతర చర్య ప్రచురణ (పదాల ద్వారా మాట్లాడినా లేదా రాసినా లేదా సంకేతాల ద్వారా లేదా కనిపించే ప్రాతినిధ్యం ద్వారా లేదా ఇతరత్రా) చేయకూడదు. కేసు వాస్తవాలను పరిశీలిస్తే ఈ కేసులో అప్పీలుదారు నేరపూరిత చర్యలు ప్రత్యేకంగా సెక్షన్ 2 (సి) క్రిందకు వస్తాయని స్పష్టమవుతున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. ఏదైనా న్యాయపరమైన విచారణను సక్రమంగా నిర్వహించటం అనేది అధిక ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశం. ఇది ఈ దేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనా విధానానికి పునాది అయిన న్యాయ పాలనతో వియదీయరాని విధంగా అనుసంధానం అయివున్నదని చెప్పారు. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని సుప్రీంకోర్టు ధిక్కారణ, కోర్టు ధిక్కార చట్టం, 1971 ధిక్కార ప్రక్రియలను నియంత్రించే నిబంధన్ల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై సూమోటోగా ధిక్కార చర్యలు ప్రారంభించాలని ఆ లేఖలో లక్ష్మీనారాయణ, భారత ప్రధాన న్యాయమూర్తిని అభ్యర్థించారు.



# భయం టిడిపి బయోడేటాలో లేదు

- కార్యకర్తలకు ధైర్యం చెప్పిన లోకేష్ -

కార్యకర్తలు ఎవరూ అక్రమ కేసులకు భయపడవద్దు. వారికి తెలుగుదేశం పార్టీ అండగా వుంటుంది. ప్రజలపక్షాన ధైర్యంగా పోరాటం చేసి, భయం అనేది మన పార్టీ బయోడేటా లోనే లేదని నిరూపించండి. అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం లోకేష్ పూతలపట్టు నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల కు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు లోకేష్ ను కలుసుకొని తమపై కొనసాగుతున్న వేధింపుల గురించి వివరించారు. జనవరి 7వ తేదీన వైసీపీ జెడ్పీటీసీ ఈశ్వరరెడ్డి, ఆయన అనుచరులు తమపై దాడిచేసి తీవ్రంగా గాయపరచారని ఆరోపించారు. టిడిపి బ్యానర్లు చింపివేసి తమను రెచ్చగొట్టారని చెప్పారు. దాడి చేసి గాయపరచటమే గాకుండా తమపైనే వివిధ సెక్షన్ ల క్రింద అక్రమ కేసులు బనాయించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్లో ఎస్ ఐ శ్రీనివాస్ తమను విచక్షణారహితంగా లాటీలతో కొడుతూ కనీసం 50మండి టిడిపి నాయకులు, కార్యకర్తల పేర్లు చెప్పాలని బలవంతం చేశారని, సి ఐ ఆశీర్వాదం తమను నీచాతినీచంగా అసభ్యపదజాలంతో దూషించారని, టిడిపిలో తిరిగితే ఎన్ కౌంటర్ చేస్తామని బెదిరించారని వారు ఆరోపించారు. మేజిస్ట్రేట్ ముందుకు ఒక్కొక్కరినీ పంపించే సమయంలో తమపై తుపాకీ గురిపెట్టి, పోలీసులకు వ్యతిరేకంగా చెబితే కాల్చేస్తామంటూ ఎస్ ఐ శ్రీనివాస్ బెదిరించరాణి చెప్పారు. సి సుధాకర్, టి సయ్యద్ బాషా, కె హఫీజుల్లా, ఎస్ ఫిరోజ్, ఎం ఆదిల్, పి రియాజు, అక్రమ్, షాబా కరీం లను అక్రమంగా అరెస్టు చేసి పీలేరు సబ్ జైలులో 25 రోజులపాటు నరకం చూపించారని వారు లోకేష్‌కు వివరించారు.



# గంజాయి స్మగ్లర్ల పాపం, పరదేశి కుటుంబానికి శాపం

- ప్రమాదభీమా పరిహారంతో ఆదుకున్న తెలుగుదేశం -

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం గంజాయి స్మగ్లర్లకు స్వర్గమైంది. గంజాయి ముఠాలు చేసిన పాపం, తెలుగుదేశం కార్యకర్త పరదేశ కుటుంబానికి శాపంగా పరిణమించింది. పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, టేకుమంద గ్రామంలో నివసించే పరదేశికి తెలుగుదేశం అంటే వల్లమాలిన అభిమానమని. పరదేశి కరడుగట్టిన టిడిపి కార్యకర్త, ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. భార్య కన్నమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో ప్రశాంతంగా జీవించేవారు. 2020 జూన్ 5వ తేదీన గంజాయి తరలిస్తున్న స్మగ్లర్ల వాహనం అతి వేగంగా వచ్చి పరదేశి ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో పరదేశ అక్కడికక్కడే మరణించారు. టిడిపి సభ్యత్వం తీసుకున్న పరదేశికి మంజూరైన రూ. 2లక్షల బీమా పరిహారాన్ని టిడిపి ఆయన కుటుంబానికి అందజేసింది. కుటుంబాన్ని పోషించే యజమాని హఠాత్తుగా చనిపోతే, రోడ్డునపడ్డ కుటుంబానికి బీమా సొమ్ము తాత్కాలికంగా ఆధారమైంది. పిల్లల చదువు, పెళ్లి అవసరాలకు టిడిపి అందించిన సాయం ఉపయోగపడింది. తన భర్త మరణం తరువాత కుటుంబసభ్యులుగా తమను భావించి ఆదుకున్న టిడిపికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కన్నమ్మ చెబుతోంది. యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ని కలిసి తన భర్తకి జరిగిన ప్రమాదం, పార్టీ ఆదుకున్న తీరు వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'చంద్రన్న' తోనే బాలల బంగారు భవితకు బాటలు

- యువగళం పాదయాత్రలో నారాలోకేష్



టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయటం ద్వారానే నేటి బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయటం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. చంద్రబాబు అధికారంలోకి రావటం ద్వారానే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం శేషాపురం లో మహిళలతో శుక్రవారం లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం టిడిపి వల్లనే వచ్చిందన్నారు. 2014 లో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో వున్నప్పటికి పసుపుకుంకుమ క్రింద 20 వేలకోట్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. 2019 లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సిఎం మహిళలను దారుణంగా మోసగించారని ఆరోపించారు. 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి మోసగించారన్నారు. దిశ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి, వాహనాలు అలంకారప్రాయంగా కొనుగోలు చేసినా ఆ చట్టాన్ని మాత్రం కాగితాలకే పరిమితం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో మహిళలు రోడ్లపై తిరిగే పరిస్తితి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవలి కాలంలో 52,587 మంది మహిళలపై దాడులు జరిగాయని, మరో 900 మంది మరణించారని పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిన విషయాన్ని లోకేష్ గుర్తుచేశారు.

మహిళలపై అఘాయిత్యాలకు సంబంధించిన కేసులలో దిశ చట్టం ప్రకారం 21 రోజుల్లో ఉరిశిక్ష ఒక్కరికయినా పడిందా అని లోకేష్ ప్రశ్నించారు. దశలవారీగా మద్యపాన నియంత్రణ చేస్తానని హామీ ఇచ్చిన సిఎం రాష్ట్రంలో కల్తీమద్యాన్ని ఎరులై పారిస్తున్నారని విమర్శించారు. కల్తీ మద్యాన్ని తయారుచేసేది జగన్, బినామీలేనని ఆరోపించారు. ఆ మద్యం తయారీ, రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. అన్నీ పెంచుతూ పోతా అని చెప్పిన సిఎం ఛార్జీలు, ధరలు, పన్నులు పెంచి, చివరకు చెత్తపై సైతం పన్నువేశారని విమర్శించారు. త్వరలోనే నీటిపన్ను పెంచే అవకాశముందన్నారు. పీల్చే గాలికి కూడా పన్నువేసినా ఆశ్చర్యం లేదని ఎద్దేవా చేశారు. అమరరాజా సంస్థ రాష్ట్రం నుంచి వెళ్ళిపోయిన కారణంగా 20వేలమంది యువత ఉపాధి అవకాశాలు కోల్పోయారని చెప్పారు.

ప్రజలను మోసగించేందుకు జగన్ మరోసారి అక్కా చెల్లీ, అవ్వా, తాతా అంటూ వస్తారని, ఆయనను చేరదీస్తారో, తరిమికొడతారో మీ ఇష్టం అని లోకేష్ పేర్కొన్నారు. యువగళం పేరు వింటేనే ప్రభుత్వం వణికి పోతున్నదన్నారు. పోలీసు వ్యవస్థ సైతం ప్రభుత్వానికి దాసోహం అంటున్నదని చెప్పారు. డమ్మీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని, సైకో పాలనను కలసికట్టుగా గద్దె దింపాలని లోకేష్ పిలుపునిచ్చారు.

# లోకేష్ ప్రార్థించే పెదవులు కావు, సాయంచేసే చేతులు

- మాటిచ్చిన మూడురోజుల్లో బండి అందజేసిన యువనేత -



ప్రార్థించే పెదవులు కన్నా సహాయంచేసే చేతులు మిన్న అంటారు పెద్దలు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాటిచ్చాడంటే, నెరవేరుస్తాడంతే అనే ముద్రపడియేంతగా నిబద్ధతతో హామీలు నెరవేరుస్తున్నారు. కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నాగరాజు అనే వ్యక్తి లోకేష్‌కి కొబ్బరి బొండాం కొట్టి ఇచ్చారు. తనపై అభిమానం చూపించిన నాగరాజుకి ఒక చేయి ఇబ్బంది ఉందని గమనించిన లోకేష్, ఏమైనా సహాయం కావాలా అని అడిగారు. సైకిల్ పై కొబ్బరి బోండాలు అమ్మకం కష్టంగా ఉందని, ఓ బండి కావాలని కోరాడు. మాటిచ్చిన మూడు రోజుల్లో నాగరాజు కోరుకున్న బండి చెంతకు చేరింది. శాంతిపురం మండల టీడీపీ నేతలు నాగరాజుకి నారా లోకేష్ పంపిన బండిని అందజేశారు.

# యువగళానికి భయపడే ప్రభుత్వం అడ్డంకులు

- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి





పలమనేరులో బహిరంగ సభ అనంతరం ప్రచార వాహనాన్ని సీజ్ చేసేందుకు ప్రయత్నించి ప్రజలు తిరగబడటంతో వదిలేశారు. బంగారుపాళ్యంలో లైల్ వెహికల్, సౌండ్ వెహికల్ ను నేడు సీజ్ చేశారు. దేశంలో ఎన్నో పాదయాత్రలు జరిగాయి. గతంలో రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు, జగన్ పాదయాత్ర, రాహుల్ గాంధీ పాదయాత్రలు చేశారు. ఎవరికీ ఏ ముఖ్యమంత్రి అడ్డంకులు పెట్టలేదు. కానీ లోకేష్ పాదయాత్రకు ఎందుకింత భయపడి కండీషన్లు పెడుతున్నారు.? లోకేష్ పాదయాత్రతో తమకు నష్టం లేదని మంత్రులు మాట్లాడారు. కానీ రోజుకో విధంగా ఇబ్బందులు ఎందుకు పెడుతున్నారు.? బంగారుపాళ్యంలో మేము మీటింగ్ చెప్పడానికి బండి కూడా ఎక్కలేదు. కానీ పోలీసులు ముందుగానే రోడ్డుకు అడ్డంగా నిలబడ్డారు.



టీంత్ పక్కనున్న బిల్డింగ్ ఎక్కి ప్రభుత్వం ఏ విధంగా అడ్డంకులు సృష్టిస్తుందో వివరించాం. మా కార్యకర్తలకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలో ఉన్నారు. అనుమతి తీసుకున్న వాహనాలను ఎందుకు సీజ్ చేశారు.? మీతో ఈ ముఖ్యమంత్రి చేయిస్తున్నారా..లేక జిల్లా మంత్రులు చేయిస్తున్నారా.? వ్యవస్థలను నాశనం చేసి, పోలీసులను అడ్డుపెట్టుకని ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది.

**పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులతో కుట్రలు : ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి**

పాదయాత్రకు ముందే అన్ని అనుమతులు తీసుకున్నాం. కానీ ఏదోవిధంగా అడ్డుకోవాలని పోలీసులు సాకులు వెతుక్కొంటున్నారు. ఎవరి పాదయాత్రకూ లేని విధంగా లోకేష్ పాదయాత్రకు 39 నిబంధనలు పెట్టారు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన రాహుల్ గాంధీ జోడోయాత్రకు ఎలాంటి నిబంధనలూ పెట్టలేదు. దీన్ని బట్టే వీళ్ల కుట్ర రాజకీయాలు అర్థమవుతున్నాయి. పాదయాత్రను





ఏదోవిధంగా అడ్డుకునేందుకు పోలీసులతో ప్రభుత్వం కుట్రలు చేయిస్తోంది. దురద్దేశంతోనే వాహనాలు సీజ్ చేసి కార్యక్రమం జరగకుండా చేస్తున్నారు. ప్లాన్ ప్రకారం పోలీసులు ముందే వచ్చి మీటింగ్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. పలమనేరు, బంగారుపాళ్యంలో వచ్చిన జనప్రభంజనం చూశాక వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. డీఎస్పీ సుధాకర్ రెడ్డికి ఖాకీ చొక్కా వేసుకునే అర్హత ఉందా.? పోలీసులతో ప్రభుత్వం తప్పులు చేయిస్తోంది. మా వాళ్లపై చేయి చేసుకుని, వాళ్లపైనే కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పాదయాత్ర ఆగే ప్రసక్తే లేదు.

**వివేకా హత్య కేసు పక్కదారి పట్టించే ప్రయత్నం : మాజీమంత్రి పితాని సత్యనారాయణ**



వివేకానందరెడ్డి హత్య కేసులో భారతీరెడ్డి పీఏ నవీన్ సీబీఐ విచారణ ఎదుర్కొంటున్నారు. జగన్ వ్యూహంలో భాగంగానే వివేకా హత్య జరిగిందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. దీన్ని దారి మళ్లించేందుకు సజ్జల రామకృష్ణారెడ్డి సలహా మేరకు పోలీసులు పాదయాత్రను అడ్డుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఉద్యమాలు, యాత్రలు జరుగుతాయి. శాంతియుతంగా జరిగే పాదయాత్రను అడ్డుకుంటున్నారు. టీడీపీ కార్యకర్తలు పోలీసుల్ని కొట్టారని నమ్మించడానికి వారి చొక్కాలు వారే చింపుకున్నారు. చట్ట ప్రకారం పోలీసులు చేయాలి. రాజశేఖర్ రెడ్డి, జగన్ రెడ్డి పాదయాత్రకు చంద్రబాబు అడ్డంకులు సృష్టించలేదు. అరాచక రాజకీయాలు నడుస్తున్న తరుణంలో యువతకు లోకేష్ అండగా వస్తున్నారు. ప్రభుత్వ కుట్రలు చూస్తుంటే లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం భయపడుతున్నట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వ కుట్రలు తిప్పికొట్టేందుకు సిద్ధం : ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు**

లోకేష్ నిల్చున్న రేకులు షెడ్డు కూలుతుందని డీఎస్పీతో చెప్తే, కూలిపోతే ఏమవుతుంది, చనిపోతారు అంతేకదా అని డీఎస్పీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతున్నారు. డీఎస్పీ ప్రవర్తన చూస్తే లోకేష్ కు హాని తలపెట్టే ప్రయత్నం జరుగుతోంది. లోకేష్ కు ఏదన్నా అయితే రాష్ట్రం అగ్నిగుండం అవుతుంది. 8 రోజులుగా ప్రజల ప్రవాహంతో, మహిళల స్వాగతాలతో పాదయాత్ర సాగుతోంది. పాదయాత్రను పరిగణలోకి తీసుకోబోమని చెప్పిన సీఎం, మంత్రులు జన ప్రభంజనాన్ని చూసి ఆపాలని చూస్తున్నారు. గొడవలు పెట్టాలన్న ఉద్దేశంతోమ డీఎస్పీ సుధాకర్ రెడ్డి, సీఐ నరసింహారెడ్డి కార్యకర్తలను కులం పేరుతో రెచ్చ గొట్టారు. పెట్టాలన్న ఉద్దేశంతో



మాట్లాడుతున్నారు. కొందరు పోలీసులు, ప్రభుత్వం చేసే కుట్రలు తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం.

**పోలీసులు జీతాలు ఎక్కడి నుండి తీసుకుంటున్నారు : రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

పోలీసులు ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటున్నారా, జగన్ సొంత జేబులో నుండి ఇచ్చే సొమ్మును జీతాలుగా తీసుకుంటున్నారా.? మీ ఖాకీ గుడ్డలు విప్పి వైసీపీ కార్యకర్తలకు ఇచ్చి..వారి జెండాలు మీరు కట్టుకోండి. ఇంతటి దుర్మార్గ పాలన ఎక్కడా, ఎప్పుడూ చూడలేదు. నువ్వు, మీ చెల్లెలు పాదయాత్ర చేశారు. ఆనాడు మా నాయకుడు తలచుకుంటే మీరు అడుగుపెట్టేవారా.? చంద్రబాబు అనే నేను అని ప్రమాణ స్వీకారం చేయగానే నువ్వు ఈ రాష్ట్రంలో ఉంటావా డీఎస్పీ సుధాకర్ రెడ్డి.? ప్రజలకు సేవ చేయండి..జగన్ కు ఊడిగం కాదు. పాదయాత్ర జగన్నాథ రథ చక్రాలు..దీనికి అడ్డు వస్తే నలిగిపోతారు.

